ప్రజాశక్తి

గురువారం 24 ఏప్రిల్ 2025 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

ఏ పంటకూ దక్కని మద్దతు

నష్టాలు ఎదుర్కొంటున్న రైతులు

ప్రజాశక్తి గుంటూరు జిల్లా ప్రతినిధి

ఉమ్మడి గుంటూరు జిల్లాలో రైతులు తీవ్ర సంక్షోభంలో చిక్కుకున్నారు. ప్రధాన పంటలు సాగు చేస్తున్న రైతులంతా తగిన మద్దతు ధరలు దక్కక నష్టాలను ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా వరి, పత్తి, మిరప, పొగాకు, అపరాలు, జొన్న, మొక్కజొన్న తదితర పంటలకు కనీస మద్దతు ధరలు లభించడం లేదు. ఖరీఫ్‌లో ఎదురైన ఇబ్బందులు రబీ సీజన్‌లోనూ ఎదురయ్యాయి. ఒకవైపు ప్రకృతి వైపరీత్యాలు, మరోవైపు చీడ పీడల ప్రభావంతో రెండు సీజన్‌లలోనూ రైతులు అల్లాడిపోయారు. 75 కిలోల ధాన్యం బస్తాను రూ.1750కు కొనుగోలు చేయాల్సి ఉండగా ఖరీఫ్‌లో తొలుత బస్తా రూ.1200 నుంచి రూ.1400 దక్కింది.



అష్టకష్టాలు పడి పండించిన పత్తి పంటను అమ్ముకోవడానికి రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. పంట మార్కెట్లోకి వచ్చేవరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుండా తీవ్ర జాప్యం చేశారు. ఇళ్లలో నిల్వ చేసుకునే అవకాశం లేక రైతులు అయిన కాడికి అమ్ముకున్నారు. జిన్నింగ్ మిల్లుల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. కనీస మద్దతు ధర క్వింటాళ్ రూ.7521 ధర ఉండగా రూ.2వేలు తక్కువగానే కొన్నారు. రైతుల వద్ద పత్తి కొనుగోలు పూర్తయిన తర్వాత మార్కెట్లో ధరలు పెరగడం గమనార్హం. ఈ ఏడాది మిర్చి రైతులకు నష్టాల ఘాటు తప్పలేదు. గతేడాది క్వింటాళ్‌కు కనిష్టంగా రూ.18 వేలు, గరిష్టంగా రూ.27 వేల లభించగా ఈ ఏడాది కనిష్టంగా రూ.9 వేలు, గరిష్టంగా రూ.13,500 మాత్రమే ధరలు లభించాయి. ఖరీఫ్, రబీలో పండించిన అన్ని రకాల అపరాలు పంటలకు కనీస మద్దతు ధరలు లభించలేదు. మినుము, పెసర, శెనగ, కంది పంటలకి గతేడాది కంటే క్వింటాళ్‌కు రూ.1000 నుంచి

▶ 2లో

10లో గుంటూరుకు 4వ స్థానం

ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ ఫలితాలు - 88.53 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-గుంటూరు



తాడికొండ ఎపిఆర్ఎస్ విద్యార్థి అబ్దుల్ రెహ్మాన్

పదో తరగతి ఫలితాల్లో గుంటూరు జిల్లా విద్యార్థులు సత్తా చాటారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులూ ఉత్తమ ఫలితాలు సాధించారు. 88.53 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో గుంటూరు జిల్లా 4వ స్థానంలో నిలిచింది. జిల్లా మొత్తం 27,255 మంది పరీక్షకు హాజరుకాగా, 24,129 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో బాలురు 14,444 మందికిగాను 12,567 మంది, బాలికలు 12,811 మందికిగాను 11,562 మంది ఉత్తీర్ణత సాధించారు. కాగా 2023లో 77.4 శాతం ఉత్తీర్ణతతో 6వ స్థానం, 2024లో 88.14 శాతం ఉత్తీర్ణతతో 16వ స్థానంలో జిల్లా నిలిచింది. ప్రస్తుతం కాకుమాను మండలం 93.38 శాతం ఉత్తీర్ణతతో జిల్లాలో మొదటి స్థానంలో, పెదనందిపాడు 93.20 శాతంతో రెండో స్థానంలో, గుంటూరు 91.31 శాతంతో మూడో స్థానంలో నిలిచాయి. చేబ్రోలు మండలంలో అత్యల్పంగా 74.91 శాతం

▶ 2లో



పల్నాడు జిల్లాలో అత్యుత్తమ మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో కలెక్టర్ పి.అరుణ్‌బాబు, జెసి సూరజ్ ధనుంజయ్ గనోరె, డిఇఒ ఎల్.చంద్రకళ, ఇతర అధికారులు, హెచ్‌ఎంలు

ఉగ్రదాడిని ఖండిస్తూ కొవ్వొత్తులతో ప్రదర్శనలు

ప్రజాశక్తి - గుంటూరు, పల్నాడు జిల్లా విలేకర్లు

జమ్మూ కాశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడిని నిరసిస్తూ బుధవారం గుంటూరు, పల్నాడు జిల్లాల్లో నిరసన ప్రదర్శనలు జరిగాయి. బాధితులకు సంఘీభావం వెల్లువెత్తింది. గుంటూరులోని వైసిపి జిల్లా కార్యాలయం నుండి బృందావన్ గార్డెన్స్ సర్కిల్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు, గుంటూరు, పల్నాడు జిల్లాల పరిశీలకులు మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడారు. భవిష్యత్తులో ఇటువంటి దాడులు చేయకుండా కేంద్ర నిఘాబృందం వ్యవహరించాలని కోరారు. మాచర్లలో వైసిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు.



మాచర్లలో..

బాధితులకు అండగా భారతీయులంతా నిలవాలని రామకృష్ణారెడ్డి అన్నారు. సత్తెనపల్లిలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి.అజయ్ కుమార్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నిరసన తెలిపారు.

రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఒప్పిచర్ల జెడ్‌పి విద్యార్థిని పావని చంద్రిక

ప్రజాశక్తి - కారంపూడి



పావని చంద్రికకు స్వీట్ తినిపిస్తున్న పల్నాడు డిఇఒ ఎల్.చంద్రకళ

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో పల్నాడు జిల్లాకు అరుదైన గౌరవం దక్కింది. కారంపూడి మండలం ఒప్పిచర్ల జెడ్‌పి పాఠశాల విద్యార్థిని పావని చంద్రిక 600 మార్కులకు గాను 598 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించింది. పావని చంద్రికను పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబుతోపాటు డిఇఒ ఎల్.చంద్రకళ, హెచ్‌ఎం విజయలలిత అభినందించారు.

మీరు చెప్పిందే జెఎసి కోరుతోంది..

బెటర్ శంకర్ విలాస్ ఫ్లై ఓవర్ సాధన సమితి



మాట్లాడుతున్న భారవి, ఇతర నాయకులు

ప్రజాశక్తి-గుంటూరు

శంకర్ విలాస్ రైల్వే ఓవర్ బ్రిడ్జికి సంబంధించి జెఎసి కొత్తగా ఏమీ కోరట్లేదని గతంలో ప్రభుత్వం ప్రకటించిన డిజైన్ ప్రకారమే ఫ్లైఓవర్ నిర్మించాలని కోరుతున్నామని బెటర్ శంకర్ విలాస్ ఫ్లైఓవర్ సాధన సమితి నాయకులు కోరారు. బుధవారం అరండల్‌పేటలోని ఓ హోటల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జెఎసి నాయకులు ఎల్.ఎస్.భారవి, పి.వి.మల్లికార్జునరావు మాట్లాడుతూ గతంలో గల్లా జయదేవ్ ఎంపిగా ఉన్నప్పుడు, తాజాగా ప్రస్తుత ప్రభుత్వం వచ్చాక కూడా ఐకానిక్ బ్రిడ్జి నిర్మిస్తామని, అండర్ బ్రిడ్జి కూడా ఉంటుందని ప్రకటించారని గుర్తు చేశారు. తీరా డిజైన్ చూశాక యూటర్న్ తీసుకున్నారన్నారు. బ్రిడ్జి పొడవును 930 మీటర్లకు కుదించి, ఆర్‌యుబి కూడా లేదని చెబుతున్నారన్నారు. మొదట ప్రకటించిన ఒరిజినల్ డిజైన్

▶ 2లో

గోల్డు వ్యాపారి ఇంట్లో చోరీ

80 గ్రాముల నగలు అపహరణ

ప్రజాశక్తి - మాచర్ల

బంగారపు నగలు కొట్టు నిర్వహించే వ్యాపారి ఇంట్లో చోరీ జరిగిన సంఘటన మాచర్ల పట్టణ నడిబొడ్డులో మంగళవారం చోటుచేసుకొంది. పట్టణంలోని పత్తి ప్యాక్టరీ సాయిబాబా గుడి పక్కన గోల్డు షాపు యజమాని ఉస్తేపల్లి రాంబాబు నివాసం వుంటున్నాడు. ఉదయం రాంబాబు అతని భార్య ఎప్పటిలాగే భోజనం తయారు చేసుకొని గోల్డు షాపుకు వెళ్లిన సమయంలో అదును చూసి గుర్తుతెలియని దొంగ తాళం పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించాడు. ఇంట్లోని లాకర్ పగలగొట్టి దానిలో వున్న నగలను దోచుకుపోయాడు. మంగళవారం రాత్రి 9 గంటల సమయంలో షాపు మూసి రాంబాబు దంపతులు ఇంటికి రాగా తలుపు తాళం, లాకర్ పగులగొట్టి కనిపించింది. లాకర్‌లో వున్న నగలు మాయం కావటంతో రాంబాబు తీవ్ర ఆవేదన చెందాడు. వివిధ రకాల నగలు 70 నుండి 80 గ్రాములు వుంటాయని వాటి విలువ సుమారు రూ. 7 లక్షలు ఉంటుందని రాంబాబు పేర్కొన్నాడు. ఈ మేరకు బాధితుడు బుధవారం పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొన్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

బాలిక పై లైంగిక దాడి కేసులో నిందితుడు అరెస్ట్

ప్రజాశక్తి తెనాలి

సామాజిక మాధ్యమంలో పరిచయమైన బాలికపై లైంగిక దాడికి పాల్పడిన యువకుడిని పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన బాలిక ఏడో తరగతి చదువుతోంది. ఆమెకు ఇన్‌స్టాగ్రామ్‌లో కృష్ణా జిల్లా మైలవరంకు చెందిన 19 ఏళ్ల అవినాష్ పరిచయమయ్యాడు. కొద్ది రోజుల క్రితం బాలిక ఇంట్లో ఎవరూ లేని సమయంలో తెనాలి వచ్చిన యువకుడు ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. భయపడిన బాలిక విషయం ఎవరికీ చెప్పలేదు. కొద్ది రోజులకు బాలిక ప్రవర్తనలో మార్పు రావడంతో గమనించిన తల్లిదండ్రులు నిలదీయటంతో జరిగిన విషయం తెలిపింది. దీంతో వారు వన్ టౌన్ పోలీసులను ఆశ్రయించగా కేసు నమోదు చేశారు. డీఎస్పీ బి. జనార్దనరావు కేసు దర్యాప్తు చేసి నిందితుడిని బుధవారం అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు.

కోర్టు సిబ్బంది విధులకు ఆటంకం కలిగించిన వారిపై కేసు నమోదు

ప్రజాశక్తి తెనాలి

కోర్టు సిబ్బంది విధులకు ఆటంకం కలిగించిన ఐదుగురిపై కేసు నమోదైంది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం స్థానిక నాజరుపేట తిరుపతమ్మ గుడి సమీపంలో ఇంటిని ఖాళీ చేయించమని ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు సిబ్బందిని ఆదేశించింది. ఇల్లు ఖాళీ చేయించేందుకు కోర్టు సిబ్బంది బుధవారం వెళ్లారు. అక్కడ నివసిస్తున్న సాయిజ్యోతి, లక్ష్మితిరుపమ్మ, వెంకటేశ్వరమ్మ, నరసింహ, వెంకటేశ్వర్లు వారిని అడ్డుకుని విధులకు ఆటంకం కలిగించారు. దీంతో కోర్టు సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేయగా వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.



అక్షయ తృతీయకి ఆఫర్లు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

అక్షయ తతీయ వేడుకల్లో భాగంగా బంగారు ఆభరణాల తరుగు, చార్జీల పై 25 శాతం వరకు తగ్గింపు రాయితీ ఇవ్వాలని నిర్ణయించినట్లు గుంటూరు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి. అహ్మద్ తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ స్టోన్స్ అండ్ అన్ కట్ డైమండ్స్ ఆభరణాల తరుగు చార్జీల పై ఫ్లాట్ 25 శాతం తగ్గింపు, వజ్రాల విలువపై 25 శాతం వరకు తగ్గింపు అందిస్తుందని తెలిపారు. అడ్వాన్స్ బుకింగ్ తో ఉచితంగా వెండి కాయిన్ ను అందిస్తుందన్నారు. తాము కొనుగోలు చేయాలనుకునే ఆభరణాల మొత్తం విలువలో కనీసం 10 శాతం చెల్లించి తమ ఆభరణాలను బుక్ చేసుకోవచ్చునని తెలిపారు. గుంటూరు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూమ్ స్టోర్ హెడ్ నదీర్, మార్కెటింగ్ మేనేజర్ గోపికిరణ్ కస్తమర్లు పాల్గొన్నారు.

10లో గుంటూరుకు 4వ స్థానం

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తీర్ణత నమోదైంది. పొన్నూరు, వట్టిచెరు కూరు, మేడికొండూరు, తెనాలి, దుగ్గిరాల, తుళ్లూరు మండలాల్లో గతేడాది కంటే ఉత్తీర్ణత పెరగగా, మిగిలిన మండలాల్లో తగ్గింది.

సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలలు..

ప్రభుత్వ పాఠశాలల్లో తాడికొండ ఎపిఆర్‌జెసి విద్యార్థి పఠాన్ అబ్దుల్ రెహ్మాన్ 592 మార్కులతో టాపర్‌గా నిలిచాడు. సంగం జాగర్లమూడి జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని మద్దినేని మనోజ్ఞ 591, తెనాలి కొత్తపేటలోని ఎన్‌డిఎఎంజిహెచ్ స్కూల్ విద్యార్థిని షేక్ ఉస్మేజాహ 591 మార్కులు సాధించారు. మంగళగిరి వీవర్స్ కాలనీలోని మున్సిపల్ హైస్కూల్ విద్యార్థి పి.వరుణ్‌సాయి 591, వల్లభాపురం జెడ్పీ హైస్కూల్ విద్యార్థి టి.పూజితరెడ్డి 591, పెదకాకాని జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని షేక్.రిజ్వాన 591 మార్కులతో టాప్ మార్కులు సాధించారు. గుంటూరులోని మైనార్టీ ఎపి రెసిడెన్షియల్ గరల్స్ హైస్కూల్, కాకుమాను మండలం, చిన్నలింగాయపాలెం జెడ్పీ హైస్కూల్, గరికపాడు జెడ్పీ హైస్కూల్, పెదనందిపాడు మండలం, గోగులమూడి, అబ్బినేనిగుంటపాలెం, గురిజవోలుగుంటపాలెం జెడ్పీ హైస్కూళ్లు, ఫిరంగిపురం మండలం అమీనాబాద్ జెడ్పీ హైస్కూల్ (ఉర్దూ), పొన్నూరు మండలం శ్రీరామా మున్సిపల్ హైస్కూల్, తెనాలి మండలం నందివెలుగు జెడ్పీహైస్కూల్, వట్టిచెరుకూరు జెడ్పీ హైస్కూళ్ల నూరుశాతం ఉత్తీర్ణత సాధించాయి.

మీరు చెప్పిందే జెఎసి కోరుతోంది..

(మొదటి పేజీ తరువాయి)

ప్రకారం హిందూ కాలేజి కూడలి నుండి లాడ్జి సెంటర్ వరకూ ఐకానిక్ ఫ్లైఓవర్ నిర్మించాలని, ఆర్‌యుబి నిర్మించాలని, సర్వీసు రోడ్లు కనీసం 30 అడుగుల వెడల్పుతో ఉండాలని జెఎసి కోరుతున్నట్లు చెప్పారు. బ్రిడ్జి పొడవు కుదించటం, అండర్ బ్రిడ్జి నిర్మించకపోవటం వల్ల ఎదురయ్యే సమస్యలను జెఎసి ప్రభుత్వం దృష్టికి తీసుకుస్తుందన్నారు. రూరల్ ప్రాంతాల్లో రైల్వే లెవల్ క్రాసింగ్స్ వద్ద ఆర్‌ఓబిలు, ఆర్‌యుబిల నిర్మాణం కోసం ఉద్దేశించిన సేతుబంధన్ పథకాన్ని గుంటూరు నగరంలో, ఇంత పెద్ద ఎత్తున ట్రాఫిక్ ఉండే ప్రాంతంలో మంజూరు చేయించి, రూ.98 కోట్లతేనే ఎంత పొడవు వస్తే అంతే బ్రిడ్జి నిర్మిస్తామని చెప్పటం సరికాదన్నారు. జెఎసికి దురుద్దేశాలు ఆపాదించటం సరికాదన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఆస్తి పన్ను పెంపుదలకు వ్యతిరేకంగా జెఎసిలోని ఇవే సంఘాలు ప్రజల తరుపున పెద్ద ఎత్తున పోరాడాయని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా ప్రజల కోసమే జెఎసి డిజైన్‌లో సవరణలు కోరుతోందన్నారు. నగరంలోని 11 లక్షల జనాభా సౌకర్యార్థం బ్రిడ్జి డిజైన్‌లో సవరణలు కోరుతున్నామని, ఫ్లైఓవర్‌కు వ్యతిరేకం కాదని, కచ్చితంగా నిర్మించాలనే చెబుతున్నామని అన్నారు. నిధులు సరిపోకపోతే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి అదనపు నిధులు సమీకరించి ఐకానిక్ బ్రిడ్జి నిర్మించాలని, ఆర్‌యుబి కూడా నిర్మించాలని కోరారు. సమావేశంలో అవగాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి, జెఎసి నాయకులు వెంకట్రావు పాల్గొన్నారు.

ఏ పంటకూ దక్కని మద్దతు

(మొదటి పేజీ తరువాయి)

రూ.3000 వరకు తగ్గాయి.

రబీ సీజన్లో ఉమ్మడి జిల్లాల్లో దాదాపు 5 లక్షల ఎకరాల్లో సాగైన జొన్న, మొక్కజొన్న, తెల్ల జొన్న తదితర పంటలకు కూడా కనీసం మద్దతు ధరలకు కొనుగోలు చేయటం లేదు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు మొక్కుబడిగా పని చేస్తున్నాయి. అకాల వర్షాల వల్ల జొన్న మొక్కజొన్న పంటలు పలు ప్రాంతాల్లో తడిసి రైతులకు నష్టం వాటిల్లింది. మొక్కజొన్నకు ప్రభుత్వ మద్దతు ధర క్వింటాళ్‌కు రూ.2225 కాగా ఈ ఏడాది క్వింటాళ్‌కు రూ.2000 నుంచి రూ.2200 వరకు ధరలు పలుకుతున్నాయి. జొన్నలు క్వింటాళ్‌కు మద్దతు ధర రూ.3460 కాగా ప్రస్తుతం రూ.1800కు మించి కొనుగోలు చేయడం లేదు. మినుములు క్వింటాళ్ మద్దతు ధర రూ.7400 ఉండగా రూ.6 వేలకు మించి కొనడం లేదు. పేసలు క్వింటాళ్‌కు మద్దతు ధర 8682 కాగా రూ.7వేలకు మించి రైతులకు ధర దక్కడం లేదు. ప్రస్తుతం పొగాకు రైతులు కూడా ధరలు భారీగా పడిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్జీనియ పొగాకు, బర్లీ పొగాకు విస్తీర్ణం ఏడాది బాగా పెరిగింది. మిర్చి స్థానంలో ఎక్కువ మంది రైతులు పొగాకు వైపు మొగ్గు చూపినా ఈ పంటకు ధరలు రావడం లేదని రైతులు వాపోతున్నారు.

హత్యా రాజకీయాలకు తావులేదు : ప్రత్తిపాటి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

కూటమిప్రభుత్వంలో హత్యలు, అరాచకాలకు తావులేదని, టీడీపీ అధికార ప్రతినిధి సంతనూతలపా డు మాజీ ఎంపీపీ వీరయ్య చౌదరి హత్యను తీవ్రంగా ఖండిస్తున్నానని శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు బుధవారం నాడు అన్నారు. స్థానిక పండరీపురంలో తన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వీరయ్య చౌదరిని చంపిన వారు వారి వెనకున్న వారు ఎవరైనా.. ఎంతటివారైనా.. చట్టం నుంచి తప్పించుకోలేరన్నారు. చట్టానికి కట్టుబడి, న్యాయబద్ధం గా పాలన చేస్తున్న ప్రజా ప్రభుత్వం ఆటవిక, ఉన్మాద చర్యలకు ముగింపు పలు కుతుందన్నారు.దోషుల్ని గుర్తించి, త్వరలోనే వారికి కఠినశిక్ష పడేలా చేస్తుందన్నారు. వీరయ్య చౌదరి కుటుం బానికి ప్రగాఢ సానుభూతి, మద్దతు తెలియ చేశారు. సంద ర్భంగా వీరయ్యచౌదరి అభిమా నులు, పార్టీ కార్యకర్తలు ఆవేశా లకులోను కాకుండా సంయమనంతో వ్యవహరించాలన్నారు.

పెన్షనర్లకు వైద్యసేవలు

ప్రజాశక్తి-సత్తెనపల్లి:

సత్తెనపల్లి పట్టణానికి, పరిసర గ్రామాలకు చెందిన చెందిన పెన్షనర్స్ కు సీనియర్ సిటిజన్స్ కు బుధవారం ఆరోగ్య సమస్యలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ మేరకు నరసరావుపేట రోడ్డులో ఇటీవల నూతనంగా ప్రారంభమైన సాయి కృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారు స్థానిక గవర్నమెంట్ పెన్షనర్స్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఈ సదస్సులో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న సాయి కృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు, ఎండి జనరల్ మెడిసిన్ ఫిజిషియన్ అండ్ డయాబెటాలజిస్ట్ డాక్టర్ సింగరాజు విద్య, ఎండి పల్మనాలజీ ఊపిరితిత్తుల ప్రత్యేక వైద్య నిపుణులు క్రిటికల్ ఎలర్జీ అండ్ స్లీప్ మెడిసిన్ డాక్టర్ సింగరాజు సాయి కృష్ణ పెన్షనర్స్ కు ఆరోగ్య పరీక్షలు చేసి సలహాలు ఇచ్చారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షనర్స్ ప్రిఫరెన్స్ ఇస్తామని వారు వైద్య సేవలను వినియోగించుకోవచ్చని తెలియజేశారు. తమ వద్దకు వచ్చేటప్పుడు సంబంధిత రికార్డులను తీసుకొని రావలసినదిగా తెలియజేశారు. ఈ వైద్య శిబిరానికి అధిక సంఖ్యలో పెన్షనర్స్ హాజరై అందరూ వైద్య పరీక్షలను చేయించుకున్నారు.

వర్సిటీ పని వేళల్లో మార్పులు

ప్రజాశక్తి - ఏఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పనివేళల్లో మార్పులు చేస్తూ వర్సిటీ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రిజిస్ట్రార్ జి సింహాచలం ప్రకటన విడుదల చేశారు. వికాస విజ్ఞప్తి మేరకు వేసవి వేడి గాలుల దష్ట్యా పని వేళలను ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం ఐదున్నర గంటల వరకు మార్పు చేసినట్లు చెప్పారు. అదేవిధంగా ప్రతి శనివారం సెలవు దినంగా ప్రకటించారు. ఈనెల 24 నుండి జూన్ 8వ తేదీ వరకు పరీక్షలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఈ మార్పులు చేసినట్లు చెప్పారు.

ఇయర్ ఎండ్ డిగ్రీ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - ఏఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పరిధిలో జనవరి ఫిబ్రవరి నెలలో జరిగిన యూజీ అన్ని కోర్సుల 1వ , 2వ, 3వ సంవత్సరాల ఫలితాలను విడుదల చేశారు. మొత్తం 636 మంది పరీక్షలకు హాజరుకాగా 615 మంది ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. రీవాల్యుయేషన్ కు మే 7వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ఒక్కొక్క పేపర్‌కు రూ .1490లు చెల్లించాల్సి ఉంటుందన్నారు.

పదిలో సత్తా చాటిన వివేకా విద్యార్థులు

ప్రజాశక్తి తెనాలి

పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాలలో వివేక విద్యాసంస్థల విద్యార్థులు సత్తా చాటారు. డైరెక్టర్ డాక్టర్ వీరనారాయణ రావు వెల్లడించిన వివరాల ప్రకారం మొత్తం 600 మార్కులకు గాను సిహెచ్ పరమేశ్వరి 595, యు జోషిత 590, ఎం అస్మిత, నిస్సి 589, మంజుశ్రీ 588, జి మహాలక్ష్మి, గీతిక, చకిత్, షయాన్ 587, సత్తార్ , రాజర్షిణి 586, సిహెచ్ భరణి, షాదియా 585, మరో 21 మంది 580 పైగా మార్కులు సాధించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆయన అభినందించారు .కార్యక్రమంలో ప్రిన్సిపల్ షహనాజ్ బేగం, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రత్నకుమారి, రమేష్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి వెంకటరత్నం పాల్గొన్నారు.



విద్యార్థులతో విద్యాసంస్థల యాజమాన్యం

ఘనంగా జూపూడి రంగరాజు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాల చైర్మన్, ప్రముఖ న్యాయవాది జూపూడి రంగరాజు జన్మదిన వేడుకలు బుధవారం కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, సిబ్బంది ఆధ్వర్యంలో రంగరాజు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, సిబ్బంది రంగరాజుకు శాలువా, పుష్పగుచ్చాలు అందచేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ డాక్టర్ ఎస్.మధుసూదనరావు, ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.



రంగరాజుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న అధ్యాపకులు

ఎఎన్‌యు ఇంజనీరింగ్ కళాశాల 4/4 సెమిస్టర్ ఫలితాల విడుదల

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఇంజి నీరింగ్ కళాశాలకు చెందిన మొదటి సెమిస్టర్ 4/4 ఫలితాలను వర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ఆల పాటి శివప్రసాదరావు బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 90.12శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. 638 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 578 మంది ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు. మే నెల ఒకటవ తేదీ వరకు పున్ణ మూల్యాంకనానికి అవకాశం ఇస్తున్నట్లు వర్సిటీ సిఈ ఆలపాటి శివప్రసాద రావు తెలియ జేశారు. పరీక్ష ఫలితాలను వర్సిటీ అధికారిక వెబ్సైట్‌లో పొందుపరిచామని www.anu.ac.in%లో విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.



అభినందనలు తెలియజేస్తున్న జవ్వాది కిరణ్

శివాలయం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్‌గా కోటేశ్వరరావు ప్రమాణ స్వీకారం

పలువురు అభినందనలు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణంలోని వేంచేసి ఉన్న శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరి స్వామి వార్ల దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ గా భోగి కోటేశ్వరరావు బుధవారం రాత్రి శివాలయం ఆవరణలో ప్రమాణ స్వీకారం చేశారు. సభ్యులుగా జేవీ సుబ్బారావు, ఎస్ గిరిబాబు, బి.వాసు, ఏ కరుణ, యు.లావణ్య, సిహెచ్ బసవమ్మ, ఐవి. లలిత, టీ మురళీకష్ణ ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో జేవి నారాయణ, శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఈవో ఏ రామకోటిరెడ్డి, శివాలయం అర్చకులు, రాష్ట్ర పద్మశాలియ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, టిటిడి బోర్డు సభ్యురాలు టి జానకి దేవి, మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్, రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వాహక కార్యదర్శి జవ్వాది కిరణ్ చంద్ అభినందనలు తెలిపి సత్కరించారు. వారితోపాటు సభ్యులూ ప్రమాణ స్వీకారం చేశారు.

కార్డెన్ సెర్చ్‌లో 30 వాహనాలు స్వాధీనం

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్ : పట్టణలోని రంగాకాలనిలో పట్టణ డిఎస్పీ హనుమంతరావు నేతృత్వంలో మంగళవారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఎస్పీ ఆదేశాల మేరకు రంగా కాలనీలో కార్బన్ సెర్చ్ నిర్వహించి పత్రాలు లేని వివిధ రకాలకు చెందిన 30 ద్విచక్ర వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. మారణాయధాలు గుర్తించలేదన్నారు. కార్యక్రమలో ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

కొత్త ఆలోచనలు... సరికొత్త ఆవిష్కరణలు

ఎస్ఆర్ఎంలో ఆకట్టుకున్న ఈసీఈ ఓపెన్ హౌస్



విద్యార్థులు చేసిన ప్రాజెక్టులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకుంటున్న ప్రొఫెసర్లు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం అబ్దుల్ కలామ్ ఆడిటోరియంలో ఓపెన్ హౌస్ డే'ను నిర్వహించారు. యూని వర్సిటీకి చెందిన ఇంజినీరింగ్ విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్లు, ఫ్యాకల్టీలు తమ ప్రాజెక్టులతో హౌస్‌లో పాల్గొన్నారు. విద్యార్థుల నుంచి 150 పైగా పరిశోధక ప్రాజెక్టులు, ఫ్యాకల్టీల నుంచి మూడు నూతన అంకుర ప్రాజెక్టులు పోటీ పడ్డాయి. యూని వర్సిటీ ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సిహెచ్ సతీష్ కుమార్ ప్రదర్శనను ప్రారంభించారు. విద్యార్థుల్లో నూతన సృజనలకు ప్రాణం పోయ డమే కాకుండా కొత్త ఆవిష్కరణలకు ఈ తరహా కార్యక్రమాలు ఉపయోగపడతాయని ప్రొఫెసర్ సతీష్‌కుమార్ అభిప్రాయపడ్డారు. డ్రోన్, సెన్సార్, సోలార్ పవర్ టెక్నాలజీలతో రూపొందించిన పలు ప్రాజెక్తులు విశేషంగా ఆకట్టుకున్నాయి. నూతన ప్రాజెక్టులతో కొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టిన విద్యార్థులు పూజారి శ్రీసాయి మణికంఠ, అజిత్ కుమార్ (అటానమస్ డ్రోన్ డెలివరీ సిస్టమ్), సేడ్ జాబ్ గెలేజా (రోబోటిక్స్ అండ్ బయోనిక్స్), జల్లేపల్లి భనేష్ కుమార్ షేక్ సాయితే జమీన్, పొండల వెంకట రమణమూర్తితో పాటు పలువురు ఎంటెక్ విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పరువురు పారిశ్రామికరంగ నిపుణులతో పాటు రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ్ కుమార్, డీన్ సీవీ టామి, ఈసీఈ హెడ్ డాక్టర్ కేపే సునీత, డైరెక్టర్ అనూప్ సూర్యవంకి ప్రొఫెసర్లు వడ్డి రమేష్, సుజిత్‌కల్లూరి, డాక్టర్‌ప్రద్యుత్, డాక్టర్‌శివశంకర్ పాల్గొన్నారు.

రెండు రోజుల జాతీయ వర్క్‌షాపు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ విభాగం ఆధ్వర్యంలో యుజిసి స్పాన్సర్ రెండు రోజుల జాతీయ వర్క్ షాప్ అన్ మ్యానెడ్ ఏరియల్ వెహికల్స్, అడ్వాన్స్డ్, అప్లికేషన్స్ రెండు రోజుల వర్క్ షాపు లో భాగంగా రెండో రోజు కార్యక్రమం డైక్‌మెన్ ఆడిటోరియంలో ప్రారంభించడం జరిగింది. రెండో రోజులో భాగంగా మొదటి సెషన్‌లో ఆచార్య ఎన్జీరంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ అంగిరేకుల సాంబయ్య మాట్లాడుతూ "మీకు ఆహారం అవసరమైతే, మీరు ఏ వృత్తిలో ఉన్నా, వ్యవసాయ వృత్తిని కూడా చేపట్టండి"అనే నినాదం ఇచ్చారు. మేఘాలయ రాష్ట్ర జి ఐ ఎస్ యు ఏ వి సెంటర్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్మార్ట్ గవర్నెన్స్ ప్రతినిధులు వై.కిషోర్‌కుమార్ మాట్లాడుతూ డ్రోన్స్‌ను అగ్రికల్చర్ సర్వే, వైల్డ్ లైఫ్, మైనింగ్ అర్బన్ ప్లానింగ్, మ్యాపింగ్ అంశాలపై అవకాశాలు కల్పించారు. సెన్సార్, డ్రోన్ కెమెరాస్, ఆర్ జి టి ఎస్ థర్మల్ కెమెరా, లైడార్ గురించి అవగాహన కల్పించారు. మ్యాపింగ్ సాఫ్ట్వేర్, పిక్స్ 4 డి, మీద డెమో ఇచ్చారు. యుఏవి స్టార్ట్ అప్ ఎలా ప్రారంభించాలి? వాటికి సంబంధించిన మెలకువలు, డ్రోన్స్ ఫ్యూచర్ ట్రెండ్స్ గురించి అవగాహన కల్పించారు. రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం మాట్లాడారు. అనంతరం పాల్గొన్నవారికి సర్టిఫికెట్లు అందజేశారు. కన్వీనర్ డాక్టర్‌ఎండి తౌ సిఫ్ అహ్మద్ కో కన్వీనర్ డాక్టర్ సిహెచ్ తిరుమలరావు ఓట్ ఆఫ్ థాంక్స్ తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆచార్య పి. సిద్దయ్య, అసిస్టెంట్ ప్రిన్సిపల్స్ డాక్టర్ ఎం. గోపికృష్ణ డాక్టర్ బి. చంద్రమౌళి మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ బి. పూర్ణ చంద్ర శేఖర్, డాక్టర్ టి.సుశీల, కొండ శ్రీదేవి, పి నరేంద్రమోహన్, అతిథి అధ్యాపకులు డాక్టర్ బి .విజయ్ కుమార్, వై ప్రణతి రెడ్డి, సాంకేతిక నిపుణులు కెఆర్ఎస్ఏ రామారావు, ఎల్.సాంబశివరావు, కే.సురేష్, కోడూరు కనకరాజు పాల్గొన్నారు.



సర్టిఫికెట్ అందజేస్తున్న ఆచార్య సింహాచలం

ప్రాంగణ ఎంపికలలో 15 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌కు చెందిన ఐటి రం గంలో ప్రఖ్యాత అగ్నెస్ సాఫ్ టెక్ కంపెనీ నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో తమ విద్యార్థులు15మంది కొలు వులు సాదించారని ఏఎంరెడ్డి మెమోరియల్ కళాశాలల సెక్ర టరీ అట్లూరి శాంతి శ్రీనివాసరెడ్డి అన్నారు. నరస రావుపేట మండలంలోని పెట్లూరివారి పాలెం గ్రామ పరిధిలోని తమ కళాశాల అటానమస్ క్యాంపస్‌లో కంపెనీ ప్రతినిధులు ప్రాంగణ ఎంపికలు నిర్వహించారన్నారు. ప్రాంగణ ఎంపికలలో 50 మంది పాల్గొనగా కంపెనీ ప్రతినిధులు వివిధ విభాగాలలో నిర్వహించిన ఇంటర్వ్యూలలో ప్రతిభ చాటిన 15 మంది విద్యార్థులను ఎంపిక చేశారన్నారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు శిక్షణా కాలంలో వార్షిక వేతనం రూ 4 నుండి రూ.4.80 లక్షల వరకు చెల్లించనున్నట్లు కంపెనీ ప్రతినిధులు వెల్లడించారన్నారు. సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ మల్లికార్జున్, డిప్లొమా ప్రిన్సిపాల్ డాక్టర్ కె. కష్ణారెడ్డి, అకడమిక్ డీన్ డాక్టర్ కిశోర్ రెడ్డి అన్ని శాఖల హెచ్.డి లు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న కంపెనీ ప్రతినిధులు

ధూళిపాళ్లలో గుర్తు తెలియని మృతదేహం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి మండలంలోని ధూళిపాళ్ళ గ్రామంలోని సుమారు 35 సంవత్సరాలు నుండి 40 మధ్య వయసు ఉన్న పురుషుని మృతదేహం బుధవారం లభ్యమైంది. సత్తెనపల్లి రూరల్ సిఐ ఎంవీ సుబ్బా రావు ఎస్ఐ అమినుద్దీన్ సంఘ టనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకా రం మతుమెరూన్ రంగు టీషర్ట్ షర్టు గ్రే రంగు ప్యాంటు ధరించాడు మృతుని మెడకి రెండు తాయెత్తులు మృతుని కుడి చేతికి రబ్బర్ బ్యాండ్ ధరించాడు. మృతుడు పొడవు సుమారు 5 అడుగుల 2 అంగుళాల ఎత్తు వుంటాడని మృతుని వివరములు తెలిసిన వారు వెంటనే సత్తెనపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ నందు సమాచారం తెలియచేయాలని విజ్ఞప్తి చేశారు. వివరాలకు. సత్తెనపల్లి రూరల్ సిఐ 9440796231, ఎస్ఐ -8019998643 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.



దీక్షలో కూర్చున్న పారిశుధ్య కార్మికులు

35వ రోజుకు మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సమ్మె

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆప్కాస్ ఉన్న తమకు ఆప్కాస్‌లో ఉన్న మిగతా కార్మికులతో పాటు అన్ని పని దినాలకు రూ 21 వేలు వేతనం చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు చేపట్టిన నిరసన బుధవారం 35వ రోజుకు చేరుకుంది. కార్మికులు మాట్లాడుతూ జిల్లా ఇంచార్జ్ మంత్రి గొట్టి పాటి రవి కుమార్, కలెక్టర్ పి.అరుణ్ బాబు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, పురపాలక సంఘం అధికారులు స్పందించి తమ సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం కొన సాగిస్తామన్నారు. యూనియన్ పల్నాడు జిల్లా గౌరవ అధ్యక్షులు సిలార్ మసూద్ మాట్లాడుతూ కార్మికులు అంకుటిత దీక్షతో 35 రోజులుగా పోరాటం చేయడం పట్ల అభినందించారు. పోరాడి హక్కులు సాధించుకోవాలని పిలుపు నిచ్చారు.



పోలీసుల అదుపులో నిందితులు

బంగారు గొలుసు దొంగల అరెస్టు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

మహిళల మెడల్లో బంగారు గొలుసులను అపహరిస్తున్న ఇద్దరు నిందితుల అరెస్ట్ చేసి రూ.లక్షన్నర విలువైన 20 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నట్లు సౌత్ డిఎస్పి జి.భానోదయ తెలిపారు. నిందితులు మామా, అల్లుళ్లు అని తెలిపారు. ద్విచక్ర వాహనంపై సంచరిస్తూ అడ్రస్ అడుగు తున్నట్లు నటించి చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన వీరిని అరెస్టు చేసి నట్లు తెలిపారు. పాత గుంటూరుకి చెందిన బాణావత్ బద్రు నాయక్, మాచర్ల మండలం చింతల తండకి చెందిన కేతవత్ శరత్‌ను అరెస్టు చేసినట్లు ఆమె బుధవారం మీడియాకి తెలిపారు. వీరిద్దరూ కలిసి ఈనెల 19న ఇన్నర్ రింగ్ రోడ్డు, ఎలైట్ కార్ కేర్ సమీ పంలో ఒంటరిగా స్కూటీపై వెళ్తున్న మహిళను వేరొక స్కూటీపై వెళ్తున్న వీరు ఆపి అడ్రస్ అడుగుతూ, అకస్మాత్తుగా ఆమె మెడలో ఉన్న బంగారు చైనును బలవంతంగా లాక్కొని పారిపోయారనీ తెలిపారు. కేసు నమోదు చేసి, సాంకేతిక పరిజ్ఞానం, సీసీ కెమెరాల పరిశీలన ద్వారా సేకరించిన ఆధారాల నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. కేసును నల్లపాడు సీఐ కె. వంశీధర్ దర్యాప్తు చేస్తున్నారు.

కొనసాగుతున్న ప్రత్యేక పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణం బిసి కాలనీలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. బుధవారం జరిగిన పారిశుధ్య కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, ఐటీడీపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవింద బాబు కాలువలు, రోడ్లను శుభ్రం చేసి పిచ్చి మొక్కలను తీసివేశారు. ఆ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలోని పిల్లలతో కాసేపు ముచ్చటించారు. కార్య క్రమం లో భువనచంద్ర టౌన్ హాల్ కమిటీ కార్యదర్శి గుత్తా అంకమ్మ చౌదరి, టిడిపి సీనియర్ నాయకులు క్రాంతి, ఐటీడీపి, కూటమి నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

10 ఫలితాల్లో పల్నాడు 7 స్థానాలు పైకి



598 మార్కులు సాధించిన ఒప్పిచర్ల జెడ్‌పి పాఠశాల విద్యార్థినిని అభినందిస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు, జెసి, డిఇఒ తదితరులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

బుధవారం విడుదలైన పదో తరగతి పరీక్షలలో పల్నాడు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అసాధారణ ప్రతిభ కనబరిచారని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు అభినందించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల పరిధిలో 598 మార్కులు పల్నాడు జిల్లా నుంచే నమోదయ్యాయన్నారు. పదో తరగతి ఫలితాల్లో గతేడాది 18వ స్థానంలో ఉన్న పల్నాడు జిల్లా ఈ ఏడాది 11వ స్థానానికి చేరిందన్నారు. ఈ ఫలితాల సాధనకు కృషి చేసిన డీఈవో చంద్రకళ, ఎంఇఒలు, ఇతర విద్యాశాఖాధికారులను కలెక్టర్ అభినందించారు.

కలెక్టర్ సూచనలతోనే ఈ ఫలితాలు : డిఇఒ

జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు తీసుకున్న చర్యల వల్లే ఈ విద్యా సంవత్సరంలో పల్నాడు జిల్లా మెరుగైన ఫలితాలు సాధించగలిగిందని జిల్లా విద్యా శాఖ అధికారి ఎల్.చంద్రకళ చెప్పారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఎస్‌సిఇఆర్‌టి అందించే స్టడీ మెటీరియల్‌కు అదనంగా సులభతరంగా ప్రిపేర్ అయ్యేందుకు ప్రత్యేక మెటీరియల్ తయారు చేయించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశామని గుర్తు చేశారు. సంక్షేమ హాస్టళ్లను సందర్శించి విద్యార్థులకు మెటీరియల్ అందిందా, లేదా అని కలెక్టర్ స్వయంగా పరిశీలించారన్నారు. టాపర్లకు, చదువులో వెనకబడిన విద్యార్థులకు వేరు వేరుగా లక్ష్యాలు నిర్దేశించుకుని పరీక్షలకు సన్నద్ధం చేశామన్నారు. భవిష్యత్తులోనూ 7,8 తరగతుల నుంచి చదువులో వెనకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలనే కలెక్టర్ ఆదేశాలను పాటిస్తామన్నారు.

కావ్యశ్రీని దత్తత తీసుకున్న కలెక్టర్

పదో తరగతిలో 590 మార్కులు సాధించిన కారంపూడి జెడ్‌పి పాఠశాల విద్యార్థిని కోనేటి కావ్యశ్రీని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు దత్తత తీసుకున్నారు. రామయ్య, కోటేశ్వరమ్మ దంపతుల కుమార్తె కావ్యశ్రీ ఉన్నత చదువులకు ఇబ్బంది లేకుండా చూస్తానన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివితే మంచి మార్కులు రావనే అభిప్రాయాలను పటాపంచలు చేస్తూ జిల్లా విద్యార్థులు అసాధారణ ఫలితాలు సాధించారన్నారు. ఇదిలా ఉండగా 598 మార్కులు సాధించిన ఒప్పిచర్ల జెడ్‌పి పాఠశాల విద్యార్థిని పావని చంద్రికను రోడ్లు భవనాల శాఖ ఎస్‌ఇ రాజా నాయక్ దత్తత తీసుకున్నారు.



రెంటచింతలలో 45 డిగ్రీల ఉష్ణోగ్రత

ప్రజాశక్తి - రెంటచింతల

తెలుగు రాష్ట్రాల్లో అత్యధిక ఉష్ణోగ్రత నమోదయ్యే ప్రాంతమైన రెంటచింతలలో బుధవారం పగటి ఉష్ణోగ్రత 45 డిగ్రీలు నమోదు కావడంతో జనం అల్లాడిపోయారు. అధిక ఉష్ణోగ్రతకు తోడు వడగాల్పులు వీయడంతో మధ్యాహ్నం వేళ బయటికి రావాలంటే జనం భయపడుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే ప్రధాన రహదారి నిర్మానుష్యంగా మారింది. ఉదయం 8 గంటల నుంచి భానుడు తన ప్రతాపాన్ని చూపడంతో వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

28న మున్సిపల్ వైస్‌చైర్మన్ ఎన్నిక

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల మున్సిపల్ వైస్‌చైర్మన్ పదవికి ఈనెల 28న ఎన్నికల నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రిసైడింగ్ అధికారిగా గురజాల ఆర్డీవో వ్యవహరిస్తారని, సోమవారం ఉదయం 11 గంటలకు స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాలులో ఎన్నిక ఉంటుందని పేర్కొన్నారు.

'పది' ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల సత్తా

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో సత్తెనపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో విద్యార్థి ఎం.సాయిచరణ్ 587 మార్కులు, బాలికల గురుకుల పాఠశాల విద్యార్థిని సిహెచ్.సుంగదిని 578 మార్కులు భృగబండ జెడ్‌పి పాఠశాల విద్యార్థిని పి.కుసుమ వెంకట హరిప్రియ 586 మార్కులు, కట్టమూరు జెడ్‌పి పాఠశాల విద్యార్థి వై.పవన్ 576 మార్కులు, నందిగామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని పి.ప్రణీత 574, కొమెరపూడి విద్యార్థిని ఎం.శ్రీ రేవతి 570, ఫణిదం ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని కె.మోహానమైతి 567, వెన్నాదేవి ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని దేవిశ్రీ సాహితి 565, అబ్బూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థి శ్రీహర్ష 564, రెంటపాళ్ల విద్యార్థిని టి.హేమలత 556, ధూళిపాళ్ల విద్యార్థిని ఎం.నవ్య,552, లక్కరాజు గార్లపాడు విద్యార్థిని ఎం.యామిని 549, పెదమక్కెన విద్యార్థిని పి.యోగహర్షిత 545, గుడిపూడి జెడ్‌పి పాఠశాల విద్యార్థి వై.అఖిత్‌రెడ్డి 522 మార్కులతో ఉత్తమ ప్రతిభ చూపారు.

రిజిస్ట్రేషన్‌లకు స్లాట్ బుకింగ్ తప్పనిసరి

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

క్రయ విక్రయాలకు స్లాట్ బుకింగ్ తప్పనిసరని మాచర్ల ఇన్‌ఛార్జి సబ్ రిజిస్ట్రార్ కె.కిరణ్ కుమార్ తెలిపారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్‌కు వచ్చే వారు స్లాట్ బుకింగ్ అనంతరం ఇరువురి సెల్‌ఫోన్‌లకు వచ్చిన ఓటిపి తెలిపిన తరువాతే రిజిస్ట్రేషన్ చేయనున్నట్టు పేర్కొన్నారు. ఈ నెల 26 నుంచి స్లాట్ బుకింగ్ విధానం అమలులోకి రానుందని, స్లాట్ బుకింగ్‌పై అవగాహన కోసం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.



ప్రధాని సభకు పల్నాడు నుండి 30 వేల మంది

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రాజధాని అమరావతిలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సభ కోసం కసరత్తు ప్రారంభించాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. దీనిపై నరసరావుపేట కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పల్నాడు జిల్లా నుండి 30 వేలమంది సభకు హాజరవనున్నట్టు ప్రాథమికంగా అంచనా వేస్తున్నామన్నారు. ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుని నియోజకవర్గ, మండల, గ్రామ, వార్డు సచివాలయ స్థాయి నుంచి ఎంత మంది ప్రజలు ఏయే మార్గాన సభకు వెళ్లనున్నారో వివరాలు సేకరించాలన్నారు. 600 వరకూ బస్సులను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. భోజన వసతిని, ఎండల దృష్ట్యా ఎక్కడికక్కడ చల్లని తాగునీరు, మజ్జిగ అందించాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే, డీఆర్వో మురళి, జిల్లా అటవీ అధికారి కృష్ణప్రియ పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థుల ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి - విజయపురిసౌత్

స్థానిక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులు పదో తరగతి పరీక్షా ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించారు. నాగెండ్ల శ్రీప్రజ్ఞిక 584 మార్కులు, ఇ.లాస్య 571, బాణావత్ శిరిషాబాయి 559 మార్కులు సాధించారు. ఈ పాఠశాల నుండి 98 మంది విద్యార్థినులు పరీక్షలకు హాజరవ్వగా 90 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 76 మంది విద్యార్థులకు గాను 60 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో ఎం.హేమలత 554, డి.సుష్మ 551 మార్కులు సాధించారు. పీటీజీ పాఠశాలలో 45 మంది విద్యార్థులకు గాను 35 మంది ఉత్తీర్ణత సాధించగా యాకసిరి మహేష్ 494 మార్కులు సాధించాడు. మాచర్ల మండలం ఏడోమైలు గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో 52 మంది విద్యార్థినులు పరీక్ష రాయగా 43 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో వి.శృతిరాణి 567 మార్కులు సాధించారు. వీరిని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్స్ మేరి మంజుల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం యు.లక్ష్మి, పీటీజీ ప్రిన్సిపాల్ పి.శామ్యూల్ జోబ్, ఉపాధ్యాయులు అభినందించారు.



నాగెండ్ల శ్రీప్రజ్ఞిక (584), యాకసిరి మహేష్ (494)

అత్యుత్తమ మార్కులతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

ప్రజాశక్తి - పెదకూరపాడు

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబర్చారని మండల విద్యా శాఖాధికారి తాడిశెట్టి సత్యనారాయణ, ప్రసాదరావు అన్నారు. మండలంలోని గారపాడు జెడ్‌పి పాఠశాల విద్యార్థిని ఎస్.షాహిర 577 మార్కులతో ప్రభుత్వ పాఠశాల విభాగంలో ప్రథమ స్థానం సాధించినట్లు చెప్పారు. ఇదే పాఠశాల నుండి 26 మంది పరీక్షకు హాజరుకాగా 9 మంది 500 పైన మార్కులు సాధించినట్లు హెచ్‌ఎం శివనాగేశ్వరావు తెలిపారు. తాళ్లూరు జెడ్‌పి పాఠశాలలో 85 మంది పరీక్షకు హాజరవగా నాగూర్‌బి 555 మార్కులతో ప్రథమ స్థానంలో నిలవగా 19 మంది 500కు పైగా మార్కులు సాధించారని, పెదకూరపాడు జెడ్‌పి పాఠశాలకు చెందిన విద్యార్థి తబ్సుమ్ 537 మార్కులు పాఠశాలలో మొదటి స్థానం సాధించాడని చెప్పారు. 500 పైగా మార్కులు ముగ్గురు విద్యార్థులు సాధించారన్నారు. వీరిని ఎంఇఒలతోపాటు హెచ్‌ఎంలు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ బెల్లంకొండ రాంగోపాలరావు అభినందించారు.



ప్రభుత్వ పాఠశాలల విభాగంలో మండలంలో ప్రహ స్థానంలో నిలిచిన ఎస్.షాహిర (577)



మాచర్ల జెడ్‌పి పాఠశాల విద్యార్థినికి 596 మార్కులు

ప్రజాశక్తి - మాచర్ల

పదోవ తరగతి పరీక్షా ఫలితాల్లో పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన షేక్ సమీరా డివిజన్ స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచారు. మొత్తం 600 మార్కులకుగాను 596 మార్కులు సాధించిన సమీరాను పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు అభినందించారు. సాధారణ మెకానిక్‌నైన తన కుమార్తె మంచి ప్రతిభ చూపటం పట్ల సమీరా తండ్రి షేక్ జాన్ ఆనందం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహం వలన బాగా చదివి మంచి మార్కులు సాధించినట్లు సమీరా తెలిపారు. ఆమెను ఎంఇఒ అల్లి సురేష్, హెచ్‌ఎం షేక్ సకీనా అభినందించారు.

జీతం బకాయిల కోసం వినతి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

జీతాలు పెరగకపోగా రావాల్సిన వాటిని కూడా ప్రతినెలా ఇవ్వకపోవడంతో ఉద్యోగులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు జె.రాజశేఖర్ అన్నారు. స్థానిక టిడ్కో గృహాల వద్దగల విద్యుత్ ఇఇ కార్యాలయంలో ఇఇ వై.ఏడుకొండలును బుధవారం కలిసి కార్మికుల సమస్యలపై వినతిపత్రం ఇచ్చారు. పెయిడ్ హాలిడేస్, పదేళ్ల ఇన్సెంటివ్, డిఎ, తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బాలాజీ నాయక్, పూర్ణచంద్రరావు, బ్రహ్మం నాయక్, ప్రసాద్ పాల్గొన్నారు.



ఉగ్ర దాడులకు ఎమ్మెల్యేల ఖండన

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

జమ్మూకాశ్మీర్‌లో ఉగ్రవాదులు పర్యాటకులపై దాడి పిరికిపందల చర్యనిమాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి బుధవారం ఓ ప్రకటనలో ఖండించారు. ఉగ్రదాడిని రాజకీయ పార్టీలు, కులమతాలకు అతీతంగా ఖండించాలని కోరారు. పాకిస్తాన్ ప్రేరిపిత ఉగ్రవాదులు భారత దేశంలో శాంతియుత వాతావరణాన్ని జీర్ణించుకోలేక ఇటువంటి దాడులకు పాల్పడుతూ రక్తపాతాన్ని సృష్టిస్తున్నారని పేర్కొన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జమ్మూ కాశ్మీర్ బైసరన్, పహల్గామ్, అనంత్‌నాగ్‌లలో పర్యాటకులపై, ప్రజలపై ఉగ్రవాదులు జరిపిన దాడి అత్యంత హేయమని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఖండించారు. 26 మంది ప్రాణాలను బలిగొన్న, అనేక మందిని గాయపరిచిన సంఘటన అనాగరికమైన చర్యగా పేర్కొన్నారు. బాధితుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. జమ్మూ కాశ్మీర్ ప్రజలతో భారత్ ఐక్యంగా నిలుస్తుందన్నారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

జమ్ము కాశ్మీర్లోని పహల్గాంలో యాత్రికుల మీద పాశవికంగా, పైశాచికంగా జరిపిన ఉగ్రవాదుల దాడిని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఎం.రాధాకృష్ణ ఖండించారు. మతోన్మాదం పెట్రేగితే మిగిలేది మారణహోమమేనని అన్నారు. ఉగ్ర వాదులు సవాలును అన్ని రాజకీయ పక్షాలు ఒక్కటై ఎదుర్కోవలసిన అవసరం ఉందని అన్నారు.

పదో తరగతిలో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

ప్రజాశక్తి - తెనాలి

పదో తరగతి పరీక్ష ఫలితాలలో పట్టణ గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ఫలితాలను సాధించారు. మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ మేకల లక్ష్మీనారాయణ వెల్లడించిన వివరాల ప్రకారం పట్టణములోని డి ఇందిర మున్సిపల్ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని షేక్ ఉస్నే జహ 591 ప్రధమ, కసం శెట్టి వెంకట నాగలక్ష్మి సుజాత 582 మార్కులతో తఅతీయ స్థానాన్ని కైవసం చేసుకోగా, అయితా నగర్ ఎన్ఎస్ఎస్ఎం హై స్కూల్ విద్యార్థిని బోరుగడ్డ లక్ష్మి మాధురి 583 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది. ఇక రూరల్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను పరిశీలిస్తే సంఘం జాగర్లమూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని మద్దినేని మనోజ్ఞ 591 మార్కులు, కాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కె ఎస్తేరు చిరంజీవమ్మ 583 మార్కులు, కొలకలూరు జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని కాలిశెట్టి పద్మప్రియ 581 మార్కులు సాధించారు. నందివెలుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 29 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరుకాగా నూరు శాతం ఫలితాలను నమోదు చేశారు. పట్టణంలోని గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల 43 శాతం ఉత్తీర్ణతతో చివరి స్థానంలో నిలిచింది. మునిసిపల్ ఉన్నత పాఠశాలల ఫలితాలలో డి.ఇందిర మున్సిపల్ బాలికోన్నత పాఠశాల 85.4 శాతం ఉత్తీర్ణతతో ప్రథమ స్థానంలో నిలువగా, మారీసు పేట ఎన్సిఆర్ఎం హైస్కూల్ 61.2 శాతం ఉత్తీర్ణతతో చివరి స్థానంలో నిలిచింది. మొత్తం మీద కార్పోరేట్ విద్యాసంస్థల స్థాయిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం నమోదు కావడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండల విద్యాధికారి డాక్టర్ మేకర్ లక్ష్మీనారాయణ డి ఇందిరా మున్సిపల్ బాలికోన్నత పాఠశాలను సందర్శించి ఉత్తమ ఫలితాలు సాధించిన షేక్ ఉస్నే జహ(591), కె వెంకట నాగలక్ష్మి సుజాత(582), లక్కరాజు నాగసాత్విక (580)ను అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈఓ లక్ష్మీనారాయణ



డి.మధు శ్రీవాణి, ఎం.గీతిక, ఎల్. కీర్తి, జి.రిషిత

ఎస్ఎల్ఎం చైతన్య విజయదుందుబి

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణంలోని ద్వారకా నగర్‌లో గల ఎస్ ఎల్ఎం చైతన్య హైస్కూల్ పదవ తరగతి ఫలితాల్లో విజయదుందుభి మోగించినట్లుగా డైరెక్టర్ ఎస్ బాలకఅష్ణ, ఎస్ రామ్ చందు తెలిపారు. 26 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 25 మంది ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. 500 పైన మార్కులు 10మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. డి.మధుశ్రీవాణి 572 మార్కులు, ఎం.గీతిక 571, ఎల్. కీర్తి 563 మార్కులు, జి.రిషిత 561 మార్కులు సాధించినట్లుగా తెలిపారు.

ఎన్‌విఎస్ విద్యానికేతన్‌లో 100 శాతం ఉత్తీర్ణత



వై.మీనాక్షి , ఎండి.రహీమున్నీసా, జీవీఎస్ కళ్యాణి

మండలంలోని నవులూరు గ్రామంలో గల శ్రీ ఎన్ వి ఎస్ విద్యానికేతన్‌లో పదవ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లుగా తెలిపారు. వై.మీనాక్షి 542 మార్కులు, ఎండి.రహీమున్నీసా 531 మార్కులు, జీవీఎస్ కళ్యాణి 502 మార్కులు సాధించినట్లుగా తెలిపారు.



చాణిక్య హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - చేబ్రోలు

పది ఫలితాలలో వడ్లమూడి చాణిక్య హై స్కూలు విజయదుందుబి మోగించింది. సందర్భంగా పాఠశాల డైరెక్టర్ చుక్క శివరామకృష్ణ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు 97% ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. మొత్తం పాఠశాల నుండి 69 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 67 మంది ఉత్తీర్ణత సాధించారని అన్నారు. ఎస్.అక్షయ్ కుమార్ 588 మార్కులుతో మండలంలో ప్రథమ స్థానములో నిలిచారని తెలిపారు. తరువాత అత్యధిక మార్కుల స్థానాల్లో ఎం గణేష్ 584 మార్కులు, వై.మనీషా 582, కే.గీతిక 582, టి స్వరూప 580, జి కార్తిక 580 మార్కులు సాధించారని తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులు మంచి చదువులు చదివి అభివృద్ధి చెందాలని పాఠశాల ప్రిన్సిపాల్ శివరామ కృష్ణ ఆకాంక్షించారు.

68 శాతం ఉత్తీర్ణత సాధించిన బిఎన్ఆర్ మున్సిపల్ హైస్కూల్

ప్రజాశక్తి - మంగళగిరి

పదవ తరగతి ఫలితాల్లో మంగళగిరి పట్టణంలో గల బి ఎన్ ఆర్ మున్సిపల్ హైస్కూల్లో 68% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు యు ఏడుకొండలు తెలిపారు. 37 మంది పరీక్షకు విద్యార్థులు హాజరుకాగా 25 మంది పాసైనట్లుగా తెలిపారు. ఎస్ డి సభన 550 మార్కులు, ఎస్ డి మీరాజాస్మిన్ 541, కె అమఅత 540 మార్కులు, ఎస్.కె. ఫాతిమా 538 మార్కులు, ఐ కావ్య 531, జి నాగసాయి కుమార్ 531 మార్కులు సాధించినట్లుగా తెలిపారు.

సత్తా చాటిన విజేత హైస్కూల్



ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మండలంలోని పెదవడ్లపూడి విజేత హైస్కూల్ బుధవారం విడుదల చేసిన 10వ తరగతి పరీక్షా ఫలితాలలో సత్తా చాటింది. హై స్కూల్ నందు పదవ తరగతి చదివిన డి. హర్షిత ఎస్ఎస్సి ఫలితాలలో 600 మార్కులకు గాను 593 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది. అదే పాఠశాలకు చెందిన ఎం ధీరజ 591, బి కార్తీక్ రెడ్డి 589, ఎన్. మహేష్ 587, ఏం. జెన్య 586, డి. యామిని 585, వై. శ్రీ నిత్య 584, బి. తేజస్విని 583, ఎస్. సాత్విక్ సాయి 583 మార్కులు సాధించారని డైరెక్టర్ శాఖమూరి ఉమా మహేశ్వర రావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఇందిరాదేవి మాట్లాడుతూ పాఠశాల నుండి 141 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాక వారిలో 500 కు పైగా మార్కులు సాధించిన వారు 66 మంది విద్యార్థులు ఉన్నారని చెప్పారు. గణితంలో 19 మంది, సైన్స్ లో ముగ్గురు, సోషల్ లో ఏడుగురు విద్యార్థులు 100కి 100 మార్కులు సాధించారని చెప్పారు. మిగిలిన విద్యార్థులు ఉత్తమశ్రేణిలో ఉత్తీర్ణులు అయ్యారని తెలిపారు. ఉత్తమ విజయాలు సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇంతటి విజయానికి కారణమైన ఉపాధ్యాయులకు సిబ్బందికి అభినందనలు తెలిపారు.

నూరు శాతం ఫలితాలు సాధించిన భగవాన్ హైస్కూల్



ప్రజాశక్తి - తాడేపల్లి

మున్సిపల్ కార్యాలయం సమీపంలోని భగవాన్ హై స్కూల్ 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో నూరు శాతం ఫలితాలు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ కానూరి శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు కానూరి దినేష్ కుమార్ తెలిపారు. 24 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 24 మంది ఉత్తీర్ణులైనట్లు చెప్పారు. కే బాలాజీ 581 మార్కులతో పాఠశాల ప్రథమ స్థానంలో నిలవగా, వరుసగా ఎస్.కె గౌస్ సిరాజ్ 57 7, ఎస్.కె షామినా షాదీప్ 574, టి సంజన 567, టి దేవకుమార్ 564, బి జస్వంత్ 599, ఏ శరణ్య 552, మార్కులు సాధించినట్లు వెల్లడించారు. 500 పైగా మార్కులు 14 మంది విద్యార్థులు విద్యార్థులు పొందినట్లు చెప్పారు. నూరు శాతం ఫలితాలు సాధించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఇంతటి విజయానికి కారణమైన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు కరస్పాండెంట్ మరియు ప్రధాన ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

తెనాలి డివిజన్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన తాడేపల్లి జడ్పీ హైస్కూల్ విద్యార్థులు

ప్రజాశక్తి- తాడేపల్లి

విద్యాశాఖ తెనాలి డివిజన్లో తాడేపల్లి కె.వి.రెడ్డి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమిరెడ్డి తాతిరెడ్డి తెలిపారు. 197 మంది 10వ తరగతి పరీక్షలకు విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారని చెప్పారు. అందులో 150 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. డోకిపర్తి నవ్య 571 మార్కులతో స్కూల్ టాపర్ గా నిలిచారని అభినందించారు. ఏ సాయి భార్గవి 568, త్వరిత 56 6, ఏ రోహిత్ 565 మార్కులతో తర్వాత స్థానాల్లో నిలిచారని పేర్కొన్నారు. అత్యధిక శాతం ఉత్తీర్ణతతో పాటు అత్యధిక మార్పులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు, కృషి చేసిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు, పిల్లల తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. ప్రథమ స్థానంలో నిలిచిన డోకిపర్తి నవ్య పేద కుటుంబంలో పుట్టి, తల్లిదండ్రుల కష్టార్జితంతో చదివి మంచి మార్కులు సాధించిన నవ్యకు పలువురు అభినందనలు తెలిపారు.



డోకిపర్తి నవ్యశ్రీ - 571/600, ఆదిరెడ్డి సాయి భార్గవి - మార్కులు 568/600

పది ఫలితాలలో నెహ్రూ నికేతన్ ప్రభంజనం

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక బోస్ రోడ్ లోని నెహ్రూ నికేతన్ విద్యార్థులు 10వ తరగతి ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు. మొత్తం 93 మంది పరీక్షలకు హాజరుకాగా 55 మంది విద్యార్థులకు 500 కు పైబడి మార్కులు సాధించారు. మొత్తం 600 మార్కులకు గాను సయ్యద్ జునేరా ఫాతిమా 586, ఇ.వేదజ, పి జాహ్నవి సాయి శఅతి 585, ఎన్ ప్రవల్లిక 583, ఆర్ దేదీప్య 582, షేక్ దానిష్ 580 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులను మేనేజింగ్ డైరెక్టర్ మురళి కాంత్ దాసరి అభినందించారు. ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో సమూల మార్పులకు అనుగుణంగా బోధనా ప్రక్రియలలో మార్పులే విజయానికి కారణమని చెప్పారు. ప్రతి ఒక్క విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులతో మురళి కాంత్ దాసరి





బి.లక్ష్మీ మాధురి, ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

ఎన్ఎస్ఎస్ఎం హైస్కూల్ విద్యార్థుల ర్యాలీ

ప్రజాశక్తి - తెనాలి

పదో తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన నేపథ్యంలో ఐతానగర్ ఎన్ఎస్ఎస్ఎం హైస్కూల్ విద్యార్థులు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పాఠశాలకు చెందిన విద్యార్థిని బోరుగడ్డ లక్ష్మీ మాధురి 583 మార్కులతో ప్రథమ స్థానంలో నిలువగా, పి అఖిల 578, వి ఒబెద్ ఒమేగా 574 మార్కులతో ద్వితీయ, తఅతీయ స్థానాలలో నిలిచారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో విద్యార్థులు డప్పు వాయిద్యాలతో ర్యాలీ నిర్వహించారు. మార్కులతో కూడిన ప్లకార్డులను ప్రదర్శించారు.

మెరిసిన చైతన్య టెక్నో విద్యార్థిని

ప్రజాశక్తి- తాడేపల్లి

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో నలకపేటలోని చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థిని ఎస్ మౌనిక 595 మార్కులతో పట్టణంలో టాపర్గా ని లిసింది. మౌనిక కు పలువురు అభినందనలు తెలిపారు.



వడ్డేశ్వరం జడ్పీ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ



ఏ. సమీరా, జె. మేరీ గ్రేస్,వర్షిక తేజు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

2025 వ సంవత్సరం పదవ తరగతి ఫలితాలలో ఎం టి ఎం సీ పరిధిలోని వడ్డేశ్వరం గ్రామ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు. ఈ సంవత్సరం 10వ తరగతి పరీక్షలలో 94 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గనగా, 60 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని, 64% ఉత్తీర్ణత సాధించారని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి సుబ్బారావు బుధవారం ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో 541 మార్కులతో ఏ. సమీరా ప్రథమ స్థానంలోనూ, 534 మార్కులతో జే మేరీ గ్రేస్ ద్వితీయ స్థానంలోనూ, 523 మార్కులతో ఎం వర్షిక తేజు తఅతీయ స్థానంలో నిలిచారని ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు కాకుమాను జోజప్ప, పి బుజ్జి బాబు, కే వెంకటేశ్వరరావు, ఈపూరి సుందర రావు పదవ తరగతి లో ఉత్తీర్ణులైన విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన చిర్రావూరు జడ్పీ హైస్కూల్ విద్యార్థులు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

2025 పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఎంటీఎంసీ పరిధిలోని చిర్రావూరు జడ్పీ హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇ. అరుణశ్రీ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2025 సంవత్సరం 10వ తరగతి పరీక్షకు 37 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరుకాగా, 31 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని అన్నారు. 20 మంది విద్యార్థులు ఫస్ట్ క్లాస్ లోను, 8 మంది విద్యార్థులు సెకండ్ క్లాస్, ముగ్గురు విద్యార్థులు థర్డ్ క్లాస్, 84% ఉత్తీర్ణత సాధించడం తమ హై స్కూల్ కి గర్వకారణమని, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ సమిష్టి కఅషి వల్లే పదవ తరగతి విద్యార్థులు ఘన విజయాలను సాధించారని ఆమె ఆనందాన్ని వ్యక్తపరిచారు. హై స్కూల్ టాపర్ గా మానేపల్లి దీపిక 523 మార్కులు సాధించిందని అన్నారు. తాడేపల్లి మండలంలోనే చిర్రావూరు జడ్పీ హైస్కూల్ విద్యార్థులు మొదటి స్థానం సాధించటం గర్వకారణం అన్నారు.

దుర్గి ప్రభుత్వ పాఠశాలలో 78శాతం ఉత్తీర్ణత

పజాశక్తి - దుర్గి

దుర్గి మండలంలో పదవ తరగతి ప్రభుత్వ పాఠశాలలో 78శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు దుర్గి మండల ఎంఈఓ బెంజిమెన్ బుధవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ దుర్గి మండలంలో 471 మంది విద్యార్థులకు గాను 367 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.



ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు

అద్భుత ఫలితాలు సాధించిన జై భారత్ స్కూల్ విద్యార్థులు

ప్రజాశక్తి - క్రోసూరు

బుధవారం విడుదలైన పదవతరగతి ఫలితాలలో మండల కేంద్రమైన క్రోసూరులోని జై భారత్ స్కూల్ విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని డైరెక్టర్ జైనేంద్ర రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యధికంగా 592/600 గుగ్గిలం విద్య సిరి, 585/600 షేక్ హుమైరా సాదియ, 582/600 జక్కా బాలాజీ, 582/600 బి. భవిత, 582/600 టి. షాలిని మార్కులు సాధించినట్లు తెలిపారు. 550 పైన 35 మంది విద్యార్థులు, 500పైగా 62 మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. ఫస్ట్ క్లాస్ 113 మంది విద్యార్థులు పొందారని తెలిపారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులను డైరెక్టర్ జైనేంద్ర రెడ్డి అభినందించారు.



ప్రతిభ చూసిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఉత్తమ ఫలితాలు సాధించిన సత్యసాయి విద్యా విహార్

ప్రజాశక్తి - మాచర్ల :

పదవ తరగతి పరీక్షా ఫలితాలలో పట్టణానికి చెందిన సత్యసాయి విద్యా విహార్ ఉత్తమ ఫలితాలు సాధించింది. పాఠశాలలో 24 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవ్వగా 24 మంది ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల హెచ్‌ఎం వై రమాదేవి, జక్క శ్రీనివాసరావు, అక్కినేని అనిల్ తెలిపారు. వి. తేజస్విని 591, కార్తీక్ 584, శ్రీవల్లి 578 మార్కులు 20 మంది పైగా 500 పైన మార్కులు సాధించినట్లు తెలిపారు. ప్రతిభ చూసిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

పదవ తరగతి ఫలితాలలో అరవింద విజయకేతనం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

2025 పదవ తరగతి ఫలితాలలో ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లి అరవింద హైస్కూల్ పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలను రాబట్టి విజయకేతనం ఎగరవేశారని అరవింద పాఠశాల ప్రిన్సిపాల్ ఇంద్రాణి బుధవారం తెలిపారు. పదవ తరగతిలో కొత్తగా ప్రవేశపెట్టిన యన్ సి ఇ ఆర్ టి సిలబస్ను విద్యార్థులు ఉపాధ్యాయులు బట్టీ పట్టే పద్ధతికి దూరం గా అర్థం చేసుకొని, దష్టి సాధించారని ఆమె తెలిపారు. బి శివ ప్రణీత, జి తేజ్ ప్రమోదు 590 మార్కులు, కె బాలయోగిత 586 మార్కులు, ఎం గణేష్ రెడ్డి 585 మార్కులు, వై జస్మితారెడ్డి 584 మార్కులతో ఉత్తమ ప్రతిభ కనబరిచారని ఆమె అన్నారు. మొత్తం పరీక్షకు హాజరైన విద్యార్థులలో 96శాతం పైగా ఉత్తీర్ణత సాధించారన్నారు. 580 పైగా 11 మంది విద్యార్థులు, 570 కి పైగా 22 మంది విద్యార్థులు ప్రతిభను కనబరచగా, ప్రతి ముగ్గురు విద్యార్థులలో ఇద్దరు విద్యార్థులకు 500కు పైగా మార్కులు రావడం పాఠశాలకు గర్వకారణమని ఆమె అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అరవింద పాఠశాల డైరెక్టర్ సాయి ఆనంద్, అకాడమిక్ కోఆర్డినేటర్ పద్మావతి విద్యార్థులను అభినందించారు.

మోడల్ స్కూల్, కస్తూర్బా విద్యార్థుల అద్భుత ప్రతిభ





ఉత్తమ ఫలితాలు సాధించిన ఏపీ మోడల్, కస్తూర్బా పాఠశాల విద్యార్థులు

ప్రజాశక్తి - క్రోసూరు

బుధవారం విడుదలైన పదవతరగతి ఫలితాలలో ఏ.పీ. మోడల్ స్కూల్ క్రోసూరు విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ మేరీ సూజన్ తెలియజేశారు. అత్యధికంగా 580/600 శ్యామ్ కుమార్ రెడ్డి, 579/600 భువన చంద్ర, 573 నాగసంజయ్ అత్యధికంగా సాధించారు. 550 పైన 13 మంది విద్యార్థులు, 500పైగా 34 మంది విద్యార్థులు సాంధించారు. పరీక్షకు 92 మంది విద్యార్థులు హాజరుకాగా 90 మంది విద్యార్థులు ఉతీర్ణత సాధించడం ఆనందంగా ఉందని, విజయం సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, విజయకారకులైన ఉపాధ్యాయులకు ప్రిన్సిపాల్ మేరీ సూజన్ శుభాభినందనలు తెలియజేశారు. క్రోసూరు కెజిబివి పదవ తరగతి ఫలితాలలో 39 మంది విద్యార్థు లకుగాను 38 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి ఉత్తీర్ణతా శాతం 97.4 సాధించినట్లు ప్రిసిపల్ ఇందిరా ప్రియ దర్శిని తెలిపారు. అత్యధికంగా దామవరపు శివపార్వతి 551, ద్వితీయ స్థానం పోసి పోగురేఖ 545, మూడవ స్థానం చిలక మేరి 536,500 కంటే ఎక్కువ వచ్చిన విద్యార్థులు తొమ్మిది మంది ఉన్నట్లు ఆమె తెలిపారు. క్రోసూరులోని స్పిమ్స్ స్కూల్ విద్యార్థి నెల్లూరి లక్ష్మి శ్రీనివాస్ 593 మార్కులు సాధించినట్లు డైరెక్టర్ గోవర్ధన్, జై భరత్ స్కూల్ విద్యార్థిని గుగ్గిలం విద్య సిరి 592 మార్కులు సాధించినట్లు జై భరత్ స్కూల్ డైరెక్టర్ జైనేంద్రరెడ్డి తెలిపారు.

'పది' ఫలితాల్లో విట్ పాఠశాల ప్రథమం

ప్రజాశక్తి- చిలకలూరిపేట

స్థానిక సుబ్బయ్యతోటలోని విట్ స్కూల్ పట్టణంలో బుధవారం ప్రకటించిన 10వ తరగతి ఫలితాల్లో పట్టణంలో ప్రథమ స్థానంలో నిలిచిందని ఆ స్కూల్ డైరెక్టర్ దండా.పవన్‌కుమార్ తెలిపారు. వికాస్‌స్కూల్ విజయ పథం లో ముందున్నదన్నారు. చిలకలూరి పేట పట్టణంలో 590కి పైగా మొదటి స్థానం నుంచి పట్టణానికి తలమాణిగా ఉందన్నారు.

595- మార్కులతో ప్రథమస్థానంలో, 594తో రెండో స్థానంలో, 593తో మూడోస్థానంలో, 592తో నాల్గవ స్థానంలో, 5915వ, 590-6వ స్థానంలోనిలిచి ఏకంగా 590కి పైన విద్యార్థులతో వికాస్ ర్యాంకుల సునామి సృష్టించిందన్నారు. 580కిపైన 12 మంది, 570కి పైన 29 మంది, 560కి పైన 38 మంది, 550 కి పైన 49 మంది, 500కి పైన 74 మందితో కేవలం



వికాస్ స్కూల్ విద్యార్థులతో ఉపాధ్యాయులు

91 మంది విద్యార్థులతో సాధించిన విజయమన్నారు. ఐఐటీ పౌడేషన్లో అయినా రాష్ట్ర ఫలితాలలో అయినా వికాస్ విట్ లిడర్ అన్నారు. మ్యాథ్స్‌లో 100కి 100-38 మంది, సైన్స్‌లో వందకివంద-12 మంది, సోషల్‌లో వందకి 100-6, తెలుగు 100-12, హిందీ 100కి 100-3గురు, ఇంగ్లీషులో అత్యధికంగా 99 మార్కులు మా విద్యార్థులు సాధించారన్నారు. ఈ విషయంలో రెండు బ్రాంచ్స్ ఘన విజయాన్ని సాధించా యన్నారు.

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు

ప్రజాశక్తి - నాదెండ్ల



పి. విజయలక్ష్మి



పి. అమూల్య




షేక్ షాహీరా

2025 పదవ తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాలలో నాదెండ్ల మండలంలోని 11 ప్రభుత్వ పాఠశాలల నుండి హాజరైన 634 మందివిద్యార్థులలో 557 మంది ఉత్తీర్ణులయ్యారు. ఉత్తీర్ణత శాతం 88. మూడు ప్రైవేటు పాఠశాలలు నుండి హాజరైన 106 మంది విద్యార్థులలో 103 మంది ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత శాతం 97. మండ ల ఉత్తీర్ణత శాతం 89. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తూబాడు నుండి హాజరైన విద్యార్థిని ప్రత్తిపాటి. అమూల్య 593/600 మార్కులతో మండలంలో మొదటి స్థానాన్ని పొందింది. శ్రీ నడికట్టు రామిరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చిరుమామిళ్ల నుండి పరీక్షలకు హాజరైన విద్యార్థిని పిట్టల విజయలక్ష్మి 591/600 మార్కుల మండల స్థాయిలో ద్వితీయ స్థానాన్ని పొందింది. ఈతరం హైస్కూల్ సాతులూరు నుండి హాజరైన విద్యార్థిని షేక్ షాహిర 588/600 మార్కులతో మండల స్థాయిలో తతీయ స్థానాన్ని పొందింది. అని మండల విద్యాశాఖ అధికారి ఈమని కష్ణారెడ్డి తెలిపారు.

10 పరీక్షల్లో సెయింట్ ఆన్స్ ప్రభంజనం

ప్రజాశక్తి - పెదకూరపాడు

పదవ తరగతి పరీక్షల్లో స్థానిక సెయింట్ ఆన్స్ పాఠశాల విద్యార్థిని వెంకట హర్షిత 589 మార్కుల సాధించారు. ఈ సందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఆర్తి మల్ల రమేష్ మాట్లాడుతూ క్రమశిక్షణకు మారుపేరు సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల అని అలాంటి పాఠశాలలో చదివి మండలంలో మొదటి ర్యాంకు సాధించడం ఆనందదాయకంగా ఉందని అన్నారు. ఉత్తీర్ణత సాధించిన హర్షితకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముంతాజ్ మాట్లాడుతూ పట్టుదల కృషి ఉంటే ఎంతటి వారైనా ప్రయోజకులవుతారని అన్నారు. కార్యక్రమంలో సిస్టర్ వేలన్గిని జ్యోతి జిల్లా టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి ముంతాజ్, ఎస్సీ సెల్ నియోజకవర్గ నాయకులు కంచర్ల సుధాకర్ పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులతో ఆర్తిమల్ల రమేష్, ముంతాజ్



వెంకట హర్షిత

మున్సిపల్ హైస్కూల్లో పదవ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు

ప్రజాశక్తి - మంగళగిరి : మంగళగిరి పట్టణంలోని వీవర్స్ కాలనీలో గల మున్సిపల్ హైస్కూల్లో ఈ సంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించి నట్లుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ శ్రీనివాసరావు తెలిపారు. 256 మంది హాజరు కాగా 179 మంది విద్యార్థులు ఉత్తీర్ణతతో 70శాతం ఉత్తీర్ణత సాధించినట్లుగా తెలిపారు. పి వరుణ్ సాయి, 591 మార్కులు, జే స్నేహ శ్రీ 590 మార్కులు, కే వైష్ణవి 587 మార్కులు, డిబి హరి నాగతిలక్ 576 మార్కులు, కే లీలప్రసాద్ 570మార్కులు, ఎం.వేదవాణి 563 సాధించి నట్లుగా తెలిపారు. 500 పైన మార్కులు సాధించిన వారు 39 మంది ఉన్నారని చెప్పారు.



వరుణ్‌సాయి



స్నేహ శ్రీ

ప్రతిభ చూపిన ఫాతిమా విద్యానికేతన్

ప్రజాశక్తి - రెంటచింతల



గీత అఖిల్‌రెడ్డి

పదవ తరగతి ఫలితాల్లో ప్రైవేట్ స్కూలు విద్యార్థులు తమ సత్తా చాటారు. ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరిగినట్లు ఎంఈఓ -2 శివ నాగేశ్వరరావు చెప్పారు ఫాతిమా విద్యానికేతనకు చెందిన బి. గీతఅఖిల్ రెడ్డికి 593, ఎం.మల్లికార్జున నాయక్ 592, కోట అనిత 591 మార్కులు వచ్చాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఏపీ గిరిజన సంక్షేమ పాఠశాలలకు చెందిన సంపత్ నాయక్ 573 మార్కులు, ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థిని పి. హారిక కు 570 సెంట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలకు చెందిన అనురాధ 550 మార్కులు సాధించినట్లు ఎంఈఓ శివ నాగేశ్వరావు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత శాతం 72.79 గా నమోదు అయిందన్నారు.

తండ్రి ప్రోత్సాహంతో.. 591 మార్కులు

ప్రజాశక్తి - తుళ్లూరు



తలతోటి ప్రహల్య

తల్లి లేకపోయినా తండ్రి ప్రోత్సాహంతో చదువే లోకంగా భవిష్యత్తులో ఐఏఎస్ కావాలన్న లక్ష్యంతో చదివి 591 మార్కులు సాధించింది తలతోటి ప్రహల్య. రాజధాని అమరావతి పరిధి లోని తుళ్లూరు మండలం శాఖమూరు దళితవాడకు చెందిన తలతోటి సురేంద్ర, సుప్రియ కుమార్తె ప్రహల్య పది పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించింది. తల్లి చనిపోయినా తండ్రి అన్ని విధాలా ప్రోత్సాహం అందించడంతో ఐఏఎస్ కావాలన్న ఉన్నతాశయంతో చదివి మంచి మార్కులు తెచ్చుకుంది ప్రహల్య. గుంటూరులోని భాష్యం స్కూల్ విద్యార్థినీ ప్రహల్యను ఉపాధ్యా యులు,గ్రామస్తులు అభినందించారు.



మాట్లాడుతున్న అవ్వారు ప్రసాదరావు, షేక్ సిలార్ మసూద్

భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నేడు ధర్నా

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలని నేడు గాంధీ పార్క్ వద్ద గల ధర్నా చౌక్‌లో భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు పల్నాడు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరగనున్న ధర్నా జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అవ్వారు ప్రసాదరావు, షేక్ సిలార్ మసూద్ పిలుపునిచ్చారు. వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు అన్యాయం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చిన హామీని, ఎన్నికల మేనిఫెస్టోను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గాలికొదిలారని విమర్శించారు. సంక్షేమ బోర్డును తక్షణమే పునరుద్ధరించాలని కార్మికులకు సంక్షేమ చట్టం ఉండాలనే సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు దేశవ్యాప్తంగా పోరాడారని పార్ల మెంటులో అప్పటి సిపిఎం ఎంపీలు కార్మికుల పోరాటానికి అండగా నిలిచి భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం చేయడంలో కీలకంగా వ్యవహరించారని గుర్తు చేశారు. హక్కుల సాధన కోసం జరిగే నేటి ధర్నాలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయ ప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

డేటా అప్ డేట్ సరిగా లేకపోతే సహించేది లేదు

స్వచ్ఛంద కార్పొరేషన్ చైర్మన్ కొమ్మ రెడ్డి పట్టాభిరామ్



సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్‌ను పరిశీలిస్తున్న పట్టాభిరామ్

ప్రజాశక్తి - చేబ్రోలు

పంచాయితీ రాజ్ శాఖ పి ఆర్ -1 యాప్ లో ఇంటింటి నుండి చెత్తకి సంబంధించి కచ్చితమైన డేటా అప్ డేట్ చేయకపోతే సహించేది లేదని స్వచ్ఛంద కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ పట్టాభిరామ్ అన్నారు. బుధవారం చేబ్రోలు ఎస్ డబ్లియుపిసి (సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్) సెంటరు పరిశీలనలో ఆయన అధికారు లని హెచ్చరించారు. తడి చెత్తని, పొడి చెత్తని వేరు చేసి తడి చెత్త ద్వారా వర్మీ కంపోస్టు, పొడి చెత్తలో వేరు చేయగా వచ్చిన రీ సైకిలిబుల్స్ అయిన ప్లాస్టిక్ ,గ్లాస్ ,పేపర్ లాంటి వాటి విషయంలో వేయింగ్ అనేది తప్పనిసరిగా ఉండాలని అన్నారు. చేబ్రోలు గ్రామపంచాయతీలో ఉన్న చెత్త నుండి సంపద సఅష్టి కేంద్రం (ఎస్‌డబ్ల్యూపిసి) షెడ్డును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టాభి రామ్ మాట్లాడుతూ స్థానిక శాసన సభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ సూచనలు మేరకు ఈ గ్రామంలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రం ను సందర్శించి పరిశీలించడం జరిగిందని అన్నారు. వేయింగ్ చెక్ చేసే విషయంలో గానీ, కలెక్ట్ చేసిన చెత్తను ప్రతి రోజు పంచాయతీరాజ్ శాఖలో ఆన్లైన్ సిస్టం ద్వారా పిఆర్ వన్ యాప్ లో అప్లోడ్ చేసే విషయంలో కానీ కొన్ని వ్యత్యాసాలు ఉన్నాయని వాటి గురించి అధికారులను ప్రశ్నించి , హెచ్చరించడం జరిగిందని చెప్పారు. డేటా ఎంటర్ చేసే విషయంలో కూడా జెన్యూన్‌గా, నిజాయితీ గా తూకం వేసి ఎంత చెత్త సేకరణ జరుగుతుంది, సెగ్రిగేషన్ ఏ విధంగా జరుగుతుంది అనే అంశాలకు సంబంధించిన డేటా పక్కాగా ఉండాలని అధికారులను హెచ్చరించారు. మండలంలోని 13 గ్రామ పంచాయతీలోని పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడి సూచించడం జరిగిందని అన్నారు. మండలంలో జరుగుతున్న డంపింగ్ ఏదైతే ఉందో దానికి పూర్తిగా అడ్డుకట్ట వేయాలని , అలాగే డంపింగ్ యార్డ్ లో ఉన్న చెత్త తగల బెట్టడం వలన వస్తున్న పొగ ఇతర కాలుష్యం వల్ల ప్రజలకు చాలా ఇబ్బంది కలుగుతుందని కాబట్టి వెంటనే దానికి కూడా అడ్డుకట్ట వేయాలని సూచించడం జరిగిందని అన్నారు. రాబోయే నాలుగు ఐదు నెలలలో గ్రామాలలో చెత్త స్వాగతం పలికే పరిస్థితిని పూర్తిగా మార్చటానికి స్వచ్ఛ ఆంధ్ర తరపున కృషి చేస్తామని పట్టాభి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సాయికుమార్, ఎంపీడీవో ఎ.ఉమాదేవి, ఈవోపిఆర్ అండ్ ఆర్‌డిటి ఉషారాణి, ఆర్ డబ్ల్యు ఎస్ ఏ పి శ్రీనివాసరావు, పి ఆర్ ఏ ఈ ఎస్ కె ఫిరోజ్ లాల్, వెలుగు ఏపీఎం శ్రీలక్ష్మి గారు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీవో, తెదేపా మండల అధ్యక్షులు మహిళా వెంకట రామరాజు, జనసేన మండల అధ్యక్షులు చందు శ్రీరాములు, మండలంలోని తెదేపా సీనియర్ నాయకులు కార్యకర్తలు, స్వచ్ఛ భారత్ మిషన్ మండల కోఆర్డినేటర్ జి.ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి కె.శ్రీనివాసరావు మండలంలోని అందరూ ఇతర పంచాయతీ కార్యదర్శులు , మండల, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



141 రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి - తాడేపల్లి : ఎసిసి సిమెంటు ఫ్యాక్టరీ కార్మికులు తమకు న్యాయంగా రావలసిన బకాయిల కోసం చేస్తున్న రిలే దీక్షలు బుధవారం నాటికి 141వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో వై యెహోషువ, ఆర్ ఇస్రాయెల్, వై సాంబయ్య, కె హగ్గయ్య, సిహెచ్ పిచ్చయ్య కూర్చున్నారు, దీక్షలను సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్, కె,ఆదినారాయణ, విశాలాంధ్ర ప్రారంభించారు. కార్యక్రమంలో ఎం,గురవయ్య, ఆశీర్వాదం, డి.మాణిక్యరావు, బి,సూర్యప్రకాష్ రావు, వి.వెంకటేశ్వరరావు, టి.నాగేశ్వరరావు, డి నాగేశ్వరరావు, ఎస్.కె.సుభాని, వి.లక్ష్మి, దుర్గ భవాని, వై రమాదేవి, ఎం శివకుమారి, ఎస్ కే ఇమాంబి, డి.మల్లేశ్వరి, ఎం శారద, సువర్ణ కుమారి, కే కాశమ్మ, డి.రమణ, బి.అంకయ్య తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు సేవాభావం అలవర్చుకోవాలి

ప్రజాశక్తి- తాడేపల్లి

విద్యార్థినీ విద్యార్థులు చిన్నతనం నుండి సేవాభావం అలవర్చుకోవాలని పెనుమాక వందేమాతరం హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు వింజమూరి పూర్ణ చంద్రశేఖర రావు, పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ తెనాలి కోటేశ్వరరావు, పి టి బి రమేష్ బాబు కోరారు. బుధవారం పాఠశాలలో స్వామి వివేకానంద స్కౌట్స్ %డ% గై డ్స్ ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన స్వార్థమే కాకుండా సమాజ సేవ చేయడానికి ముందుకు రావాలని విద్యార్థిని విద్యార్థులకు పిలుపునిచ్చారు. సామాజిక సేవా దఅక్పథం కూడా కలిగి ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో స్కౌట్స్ & గైడ్స్ ఉపాధ్యా యులు ఆర్ శంకర్, లలిత కుమారి పాల్గన్నారు.

నకిలీ ఉద్యోగుల ముఠాపై జనసేన ఫిర్యాదు

ప్రజాశక్తి- తాడేపల్లి : జనసేన పార్టీ పేరును ఉపయోగించి, తమకు ఎంపీ, మంత్రి తెలుసని నిరుద్యోగ యువకులను మోసం చేస్తున్న శివ అతని ముఠాతో తమ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని ఆ పార్టీ నాయకులు బుధవారం స్పష్టం చేశారు. శివ మరియు అతని గ్యాంగ్ పై చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని తాడేపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడారు. ఇలాంటి నకిలీ ముఠా మాటలు విని ఎవరు మోసపోవద్దని చెప్పారు. నిరుద్యోగులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. విలేకరుల సమావేశంలో జనసేన పార్టీ తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, పట్టణ సీనియర్ నాయకులు అంబటి తిరుపతిరావు, రాష్ట్ర ఐటీ కోఆర్డినేటర్ చావ్వకుల కోటేష్, నియోజకవర్గ నాయకులు జన్న రాజేష్, ఉండవల్లి గ్రామ అధ్యక్షులు శిగిరిశెట్టి రాజా రమేష్, పట్టణ 19వార్డు అధ్యక్షులు దినేష్ చక్రవర్తి, ఉపాధ్యక్షులు వీరిశెట్టి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

టెన్త్‌లో నారాకోడూరు జడ్‌పిహెచ్‌ఎస్ విద్యార్థుల విజయకేతనం



వై మౌర్య భూషణ్ - 585, ఎ. సతీష్ -579, పి తేజ -575

ప్రజాశక్తి - చేబ్రోలు

పదవ తరగతి ఫలితాలలో నారాకోడూరు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారని మండల విద్యాశాఖ అధికారి రాయల సుబ్బారావు తెలిపారు. పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 69శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో వరుసగా నారాకోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ప్రతిభను చాటారని అన్నారు. ప్రథమ స్థానంలో వై మౌర్య భూషణ్ 585 , ద్వితీయ స్థానంలో పి సతీష్ 579, తృతీయ స్థానంలో పి.తేజ 575 అత్యధిక మార్కులు సాధించారన్నారు. జడ్పీహెచ్‌ఎస్ నారాకోడూరు పాఠశాలలో 84శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. మొత్తం 174 మంది పరీక్షలు రాయగా వీరిలో 146 మంది ఉత్తీర్ణత సాధించారు. వై మౌర్య భూషణ్ 585 , పి సతీష్ 579 , పి తేజ 575 మార్కులు సాధించారు. జడ్పీహెచ్‌ఎస్ వేజెండ్ల పాఠశాలలో 54శాతం విద్యార్థులు పాసయ్యారు. డ్పీహెచ్‌ఎస్ శేకూరు పాఠశాల నుండి 73శాతం, ఎస్ ఎన్ జి హెచ్ ఎస్ చేబ్రోలు నుండి 53శాతం, కెసిహెచ్‌ఎస్ కొత్త రెడ్డిపాలెం నుండి 74శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని వివరించారు. సాధారణ ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉత్తమ ఫలితాలతో ప్రతిభ చాటిన తమ పిల్లలను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాఠశాల కమిటీ సభ్యులు అభినందించారు.

డోకిపర్రులో అదనపు తరగతి గదులను ప్రారంభించిన జోసిల్ ఎండీ



జాగర్లమూడి మురళీమోహన్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని డోకిపర్రు సమీపంలోని జోసిల్ కంపెనీ యాజమాన్యం విద్యారంగంలో దాతృత్వానికి ముందుకు వచ్చారు. నేటి బాలలే -రేపటి పౌరులు సూక్తితో సమాజ సేవలో ముందంజలో ఉంది. డోకిపర్రు గ్రామస్తుల విన్నపం మేరకు పురాతన స్థాయిలో ఉన్న స్కూల్ పెంకు భవనం స్థానంలో నూతన గదులు నిర్మాణాలు చేపట్టాలని విన్నవించారు. జోసిల్ యాజమాన్యం గ్రామస్తుల కోరిక మేరకు విద్యార్థులకు అవసరమైన అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ.29 లక్షలు వెచ్చించి నిర్మించారు. నిర్మాణం పూర్తయి బుధవారం తరగతి గదుల ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాడికొండ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ తో పాటు జోసిల్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ మురళీమోహన్ ప్రారంభోత్సవం చేశారు. గ్రామంలో విద్యార్థులకు అవసరమైన అదనపు తరగతులు అందుబాటులోకి రావడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. గదుల నిర్మాణానికి సహకరించిన జోసిల్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ మురళీమోహన్‌ను గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఇఓ ఎం.యేసురత్నం, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిమ్మా మాధవి, విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పది ఫలితాల్లో మండలంలో ప్రథమ స్థానం సాధించిన టి.పూజిత రెడ్డి



ప్రజాశక్తి - కొల్లిపర

కొల్లిపర మండలంలో 10వ తరగతి పరీక్షలలో బాలికలదే హవా కొనసాగినది కొల్లిపర మండలం వల్లభాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన టి.పూజిత రెడ్డి 600 గాను 591 మార్కులతో మండలంలో ప్రథమ స్థానంలో నిలిచిందని మండల విద్యాశాఖ అధికారి సాల్మన్ రాజు తెలిపారు. అలాగే మున్నంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సిహెచ్ జీవన 600 గాను 587 మార్కులు తెచ్చుకొని మండలంలో ద్వితీయ స్థానం, ఎన్.సుచరిత 600 గాను 583 మార్కులు తెచ్చుకొని తృతీయ స్థానంలో నిలిచారని అన్నారు.

విజయం అంటే ప్రెసిడెన్సీ.. ప్రెసిడెంట్ అంటే విజయం

ప్రజాశక్తి - చేబ్రోలు

విజయం అంటే ప్రెసిడెన్సీ ప్రెసిడెన్సీ అంటే విజయం. పాఠశాల ఉత్తీర్ణత శాతంలో ఎప్పుడు ఉత్తమ ఫలితాలు సాధిస్తూనే ఉంటుంది. ఈ ఎస్ఎస్‌సి పరీక్ష ఫలితాల్లో ప్రతి సంవత్సరం మాదిరిగానే 96 శాతం మంది విద్యార్థులు అత్యధిక మార్కులతో పాఠశాల ఉత్తీర్ణతో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు సంతోషంగా ఉందని డైరెక్టర్ బన్ బాబు వాసిరెడ్డి అన్నారు. బన్ బాబు మాట్లాడుతూ మొత్తం 50 మంది పాఠశాలలు విద్యార్థులు పరీక్షలు రాయగా వీరిలో 48 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. వీరిలో ఎం మీనిగ దేవి 584 మార్కులతో ప్రథమ స్థానం, బాల సాయి సూర్యనారాయణ 580 మార్కులతో ద్వితీయ స్థానం వై అజిత్ 576 మార్కులతో తఅతీయ స్థానం సాధించారని తెలిపారు. విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ ఆశాలత వాసిరెడ్డి, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అభినందించారు.



పుస్తక ప్రదర్శనను ప్రారంభిస్తున్న జిల్లా కార్యదర్శి

పుస్తక పఠనంతో జ్ఞానాభివృద్ధి పెరుగుతుంది

ప్రజాశక్తి - దుగ్గిరాల

పుస్తక పఠనం వలన జ్ఞానాభివృద్ధి పెరిగి సృజనాత్మక శక్తి లభిస్తుందని గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి.సుబ్బరత్నమ్మ అన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో బుధవారం ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుస్తక పఠనంతో ఏకాగ్రత పెరుగుతుందని ప్రతి ఒక్కరు గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు,ఈ కార్యక్ర మంలో గ్రంథాలయ ఇన్‌చార్జి బి.జ్యోతి లలితానంద ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

దుగ్గిరాల మండలంలో బాలికల హవా



జి.షణ్ముఖ శ్రావణి - 591, పి.రోమన సల్మా - 591

ప్రజాశక్తి - దుగ్గిరాల

పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మండల వ్యాప్తంగా బాలికల హవా కొనసాగినది. దుగ్గిరాల మాంటిసోరి విద్యార్థిని జి.షణ్ముఖ శ్రావణి 591 ఈ మని సెంట్ జోసెఫ్ పాఠశాల విద్యార్థిని పి.రోమన సల్మా 591 మార్కులు సాధించి మండల పరిధిలో అగ్రస్థానంలో నిలిచారు. మండల వ్యాప్తంగా 627 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్ష వ్రాయగా 545 మంది ఉత్తీర్ణులయ్యారు. మండలంలోని మూడు ప్రైవేటు విద్యాసంస్థలు 100 శాతం ఉత్తీర్ణత సాధించాయి. దుగ్గిరాలలోని మాంటిసోరి పబ్లిక్ స్కూల్ ఈమని సెంట్ జోసెఫ్ పబ్లిక్ స్కూల్ చిలువూరు గ్రామంలోని సెంట్ ఆల్ఫాన్సా పబ్లిక్ స్కూల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాయి.

విద్యార్థి ప్రాణాలు కాపాడిన తాడేపల్లి పోలీసులు



ప్రజాశక్తి- తాడేపల్లి

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో తక్కువ మార్కులు వచ్చా యని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నిస్తున్న యువకుడ్ని తాడేపల్లి పోలీసులు కనుక్కొని వారి తల్లిదండ్రులు చెంతకు చేర్చారు. గుంటూరుకు చెందిన కరణం అభినవ మనోజ్ బుధవారం వచ్చిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో తక్కువ మార్కులు వచ్చాయని మనస్థా పనతో ఆత్మహత్య చేసుకుంటానని ఇంట్లో ఉత్తరం రాసిపెట్టి తాడేపల్లి కృష్ణ కెనాల్ జంక్షన్ స్టేషన్‌లో దిగాడు. అప్రమ త్తమైన విద్యార్థి తల్లిదండ్రులు గుంటూరులోని లాలాపేట పోలీసులు ఆశ్రయించారు. తాడేపల్లి సిఐ బత్తుల కళ్యాణ రాజుకు లాలాపేట సీఐ సమాచారం అందించారు. కృష్ణ కెనాల్ జంక్షన్లో ఉన్న మనోజ్‌ను తాడేపల్లి పోలీసులు స్టేషన్‌కి తీసుకొచ్చి కౌన్సిలింగ్ ఇచ్చారు. లలాపేట పోలీసులకు ఫోన్ చేసి మనోజ్‌ను వారి తల్లిదండ్రులకు అప్పగించారు. సకాలంలో స్పందించి తమ బిడ్డను కాపాడిన గుంటూరు లాలాపేట, తాడేపల్లి పోలీస్ అధికారులను మనోజ్ తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

పది ఫలితాలలో బాపూజీ హవా

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మంగళగిరి మండలం ఆత్మకూరు లోని బాపూజీ విద్యాలయం ఎస్‌ఎస్సి ఫలితాలలో హవా కొనసాగింది. 100% ఉత్తీర్ణత సాధించి ఉన్నత స్థానంలో నిలిచింది. అత్యధిక మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించి నట్లు పాఠశాల చైర్మన్ వై. తులసీరామ్ తెలిపారు. పాఠశాల డైరెక్టర్ శ్రీ కుమార్ మాట్లాడారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లిఖితా కృష్ణ, పూజ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుంటూరులో పది ఫలితాల్లో మెరిసిన విద్యార్థులు

ఎంవిఎస్ స్కూల్ నూరు శాతం ఉత్తీర్ణత

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పలువురు అభినందన

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక అడవి తక్కెళ్లపాడు, సుందరయ్య నగర్‌లోని ప్రొఫెసర్ ఎంవిఎస్ కోటేశ్వరరావు మెమోరియల్ స్కూల్ విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ ఎన్.తాండవకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. నూరుశాతం ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. సిహెచ్.భాగ్యలక్ష్మి 569, ఎస్.స్వాతి 558, బి.షష్మ 553, పి.ఇందు 543, ఎ.మేఘన, యు.భార్గవ్‌సాయి 497, షేక్.మోయిన్ అలి 485 వంటి టాప్ మార్కులు సాధించారన్నారు. పేద విద్యార్థులతో, అతి సాధారణ ఫీజులతో పాఠశాలను నిర్వహిస్తూ అసాధారణ ఫలితాలు సాధించటం గర్వకారణంగా ఉందన్నారు. ఇంతటి విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులకు, సహకరించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.

కాటూరి పబ్లిక్ స్కూల్ ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు


డి భావన


కె లక్ష్మీప్రియ

పదో తరగతి ఫలితాల్లో గుంటూరు రూరల్, లాల్‌పురంలోని కాటూరి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు విజయఢంకా మోగించారని స్కూల్ డైరెక్టర్ కాటూరి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ విద్యార్థులు డి.భావన 591 మార్కులు, కె.లక్ష్మీప్రియా 590 మార్కులు, జి.నవ్యతేజస్విని, ఎస్.తేజస్విని, జే. హర్షిని 589 మార్కులు మార్కులు సాధించారన్నారు. 500 పైగా 81 మంది విద్యార్థులు సాధించారని, తెలుగు, గణితం, సైన్స్, సోషల్ సబ్జెక్టులలో వందకు వంద మార్కులు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ఆవరణలో అభినందించారు.



విద్యార్థుల్ని అభినందిస్తున్న శ్రీహరి, తదితరులు

శ్రీవిజేత విద్యార్థుల విజయఢంకా

ప్రజాశక్తి-గుంటూరు

పదో తరగతి ఫలితాల్లో ఏటి అగ్రహారంలోని శ్రీ విజేత హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిబ చూపారని స్కూల్ డైరెక్టర్ శ్రీహరి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ విద్యార్థులు కె.గాయత్రి 592 మార్కులు, సిహెచ్.ప్రణీత 584 మార్కులు, ఎస్.కె.రియాన్ 579 మార్కులు, అతికూల్ రెహమాన్ 575 మార్కులు సాధించారన్నారు. 500 పైగా మార్కులు 21 మంది విద్యార్థులు సాధించారని, నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. సోషల్, గణితంలో 100కు 100 మార్కులు సాధించారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయుల్ని శ్రీహరి అభినందించారు. కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం అన్నపూర్ణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాసర విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు



సాధికాను అభినందిస్తున్న చైర్మన్, డైరెక్ట

పదవ తరగతి ఫలితాల్లో గుంటూరు బాసర కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని విద్యాసంస్థల చైర్మన్ సాదినేని మురళీ మోహన్‌రావు తెలిపారు. షేక్.సాదికా 577, జి.త్రివేణి 573, బి.శృతి 572, బి.అనుష్కా 570 మార్కులు సాధించారన్నారు. హాజరైన వారిలో సగం మంది 500లకు పైగా మార్కులు సాధించారన్నారు. 99 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు మురళీమోహనరావు, డైరెక్టర్ సాధినేని రాధా, కె.రాంబాబు, ప్రిన్సిపాల్స్ ఆర్.అబ్రెయిమ్, బి.శ్రీలక్ష్మి సిహెచ్.అప్పిరెడ్డి అభినందనలు తెలిపారు.

సుమేధ స్కూల్ విద్యార్థుల విజయం

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక ఎన్‌జిఒ కాలనీలోని సుమేధా హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు ఫలితాలు సాధించారని స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. టి.వైష్ణవి, నాగమనోహర్ 575 మార్కులు, టి.రామచరణ్, కె.బాలనవీన్, రేణుశ్రీ 574 వంటి ఉత్తమ మార్కులు సాధించారన్నారు. 570మార్కులకుపైగా 7గురు, 550కిపైగా 16 మంది, 500కిపైగా 37 మంది విద్యార్థులు సాధించారన్నారు. 95 మందిలో 81 మందిలి ఫస్ట్ క్లాస్ సాధించారన్నారు. ఈ సందర్భంగా టాపర్లను అభినందించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు చంద్రశేఖర్‌రెడ్డి ధనవ్యాదాలు తెలిపారు.

గీతాంజలి స్కూల్ విద్యార్థుల ప్రతిభ



ప్రజాశక్తి-గుంటూరు

పదో తరగతి ఫలితాల్లో స్థానిక ఏటి అగ్రహారం, రామిరెడ్డి నగర్‌లోని గీతాంజలి హైస్కూల్ విద్యార్థులు విజయదుందుబి మోగించారని స్కూల్ డైరెక్టర్ షేక్.హుస్సేన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ విద్యార్థి షేక్ అబ్దుల్ కరీం 589 మార్కులు, షేక్.జానీభాష 582 మార్కులు, సిహెచ్ మేఘన 568 మార్కులు, బి.దుర్గా 565 మార్కులు, కె.హర్షిణి 543 మార్కులు సాధించారన్నారు. 500పైగా మార్కులు 13మంది విద్యార్థులు సాధించారని, నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. గణితం, సైన్స్‌లో వందకు వంద మార్కులు సాధించారని అభినందించారు. ఇంతటి విజయాన్ని సాధించడానికి కష్టపడిన ఉపాధ్యాయులను అభినందించారు.కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం షేక్.షాంషాద్‌భాను, ఉపాధ్యాయులు గురుమూర్తి, రాజగోపాల్ పాల్గొన్నారు.



నాగసాయి రోషిణి, ఇతర విద్యార్థుల్ని అభినందిస్తున్న హెచ్ఎం, ఉపాధ్యాయులు

ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

పదవ తరగతి పరీక్షా ఫలితాలలో గుంటూరు, చౌత్రా సెంటర్లోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల విద్యార్థులు అత్యున్నత ఫలితాలు సాధించారని ప్రధానోపాధ్యాయులు ఎండి.ఖాసిం తెలిపారు. పాఠశాల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా నాగసాయి రోషిణి అత్యధిక మార్కులు 573 సాధించిందన్నారు.ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల ఆవరణలో హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు. 13 మంది విద్యార్థులు 500పైగా మార్కులు సాధించటంతోపాటు కొన్ని సబ్జెక్టులలో విద్యార్థులు నూటికి నూరు శాతం మార్కులు సాధించారని, విద్యార్థులు, ఉపాధ్యాయుల సమిష్టి కృషితో ఈఫలితాలు సాధ్యమయ్యాయని అన్నారు. మొత్తం విద్యార్థులలో 80 శాతం మంది, ఉర్దూ మీడియం విద్యార్థుల్లో 92శాతం ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్, డిఇఒ సి.వి.రేణుక అభినందనలు తెలిపారు.



నవీన స్కూల్ విజయదుంధుబి

ప్రజాశక్తి-గుంటూరు

పదో తరగతి ఫలితాల్లో స్థానిక నగరాలులోని నవీన హైస్కూల్ విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించి, అత్యుత్తమ ప్రతిభ చూపారని స్కూల్ చైర్మన్ ఏరువ చిన్నపరెడ్డి తెలిపారు. తమ విద్యార్థులు కాకుమాను అన్వస్య 595, చింతల లాస్య 592, ఏరువ అన్విత 591, వీసం రమ్య 589, కె.వి.ఎన్.ఎస్. జతిన్ అదిత్య 588, ఈమని హర్షితరెడ్డి 587, సిహెచ్.దివ్యశ్రీయాంజలి 586, చిమటా వీరేంద్ర 586, గోవింద్ పవన్ నిఖిల్ 585, టి.రాగమల్లిక 584, ఆర్.ప్రసన్నకుమార్ 583, షేక్.ముస్కాన్ 583, బి.ఎం.శ్రీధర్ని 580 వంటి టాప్ మార్కులు సాధించారన్నారు. 500లకుపైగా 111 మందికి సాధించారన్నారు.విద్యార్థులను చైర్మన్ చిన్నపరెడ్డి, కరస్పాండెంట్ వై.చిన్నమ్మ, డైరెక్టర్ వై.నవీన్‌రెడ్డి అభినందించారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల సమిష్టి కృషితో ఇంతటి ఫలితాలు సాధ్యం అయ్యాయన్నారు.



విద్యార్థుల్ని అభినందిస్తున్న ప్రిన్సిపాల్, కరస్పాండెంట్

సెయింట్ ఆన్స్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక అమరావతి రోడ్డులోని సెయింట్ ఆన్స్ ఇంగ్లీషు మీడియం స్కూల్ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో విజయదుందుబి మోగించారని ప్రిన్సిపాల్ సిస్టర్ జి.విమలమేరి, కరస్పాండెంట్ సిస్టర్ అమలమేరి జోస్ఫిన్, సిస్టర్ జాన్సీ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ స్కూల్ విద్యార్థులు ఎం.హన్నా గ్లోరి 590, డి.ఏంజెల్ స్వీటి 589, ఎస్.దీక్షిత 587, కె.జెస్సీ 584, డి.తారకేశ్వర్, డి.గాయత్రి 581 టాపర్స్‌గా నిలిచారన్నారు. ప్రతి ఇద్దరిలో ఒకరికి 500 మార్కులు వచ్చాయన్నారు. పేద, మధ్య తరగతి గ్రామీణ ప్రాంత విద్యార్థులతో, అసాధారణ ఫలితాలు సాధించామన్నారు. ఈ సందర్భంగా టాపర్లను, ఉపాధ్యాయుల్ని అభినందించారు.

బిహెచ్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు



స్థానిక బ్రాడీపేటలోని బండ్లమూడి హనుమాయమ్మ హిందూ బాలికల పాఠశాల విద్యార్థినులు పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించారని హెచ్ఎం తెలిపారు. షేక్.జరీనా 586, జి.శ్రీలలితసహస్ర 584, షేక్.ఫౌజియానాజ్ 580, షేక్.హఫ్సాఅబ్జల్ 579, షేక్.సబీనా నౌషిన్ 575 మార్కులు సాధించారన్నారు. 500లు మార్కులకు పైగా 18 మంది విద్యార్థులు సాధించారన్నారు.ఆయా విద్యార్థులకు యాజమాన్యం అభినందనలు తెలిపింది.



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

శ్రీపూజిత స్కూల్ విజయభేరి

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక పట్టాభిపురంలోని శ్రీపూజిత విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించి, ప్రభంజనం సృష్టించారని స్కూల్ ప్రిన్సిపాల్ కంచర్ల పద్మావతి తెలిపారు. కె.సంతోష్ 591, టి.నమితాసాయిశ్రీ 586, కె.నాగషణ్ముఖ్ 581 మార్కులు సాధించారన్నారు. ఆరుగురు విద్యార్థులు 550 మార్కులు సాధించారన్నారు. మొత్తం 14 మంది 500కిపైగా మార్కులు సాధించారని, నూటికి నూరుశాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా టాపర్లను ప్రిన్సిపాల్ అభినందించారు.



జోయల్ త్యాగిని అభినందిస్తున్న కుటుంబ సభ్యులు

రాష్ట్రస్థాయిలో మెరిసిన విద్యా కుసుమం

ప్రజాశక్తి తెనాలి

పదో తరగతి పరీక్ష ఫలితాలలో రూరల్ గ్రామం కొలకలూరుకు చెందిన విద్యార్థి సుద్దపల్లి జోయల్ త్యాగి అత్యంత ప్రతిభ కనబరిచారు. 600 మార్కులకు గాను 595 మార్కులతో రాష్ట్రస్థాయిలో సత్తా చాటాడు. పట్టణంలోని కేకేఆర్ గౌతమ్ స్కూల్లో చదువుతున్న విద్యార్థి తండ్రి మురళీధర్ న్యాయవాది, తల్లి గృహిణిగా ఉన్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులతో పాటు, పాఠశాల ఉపాధ్యాయ బృందం జోయల్ త్యాగిని అభినందించారు. ఐఎఎస్ లక్ష్యంగా భవిష్యత్ ప్రణాళిక ఉంటుందని విద్యార్థి వెల్లడించారు. ఆయనను అభినందించిన వారిలో డాక్టర్ పి జోసెఫ్ రత్నాకర్, రిటైర్డ్ అధ్యాపకులు విజయవర్ధన్, ఎస్ శరత్ వెంకయ్య, డెస్క్ కార్యదర్శి ఉన్నం యెహోస్కేల్, యడ్లపల్లి రవి కిరణ్ ఉన్నారు.